PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 200, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 10 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-



### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలదే కీచకపర్వం..
## వీడియో విడుదల చేసిన మంత్రి సీతక్క

- ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చారు
- కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారు

2లో

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి: జగన్



- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని పిలుపు
- సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా

2లో

# ఎన్నారైల అండతోనే గెలిచాం..
## చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొండంత బలమిచ్చారు
### ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో ఎన్నారైల కృషి మరువలేనిది

- తెలుగుజాతిని ప్రపంచంలో నెం.1గా నిలిపే బాధ్యతను సమిష్టిగా తీసుకుందామని పిలుపు
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిరసనలకు పిలుపు
- 2029 ఎన్నికల్లోనూ ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టీకరణ



అమరావతి: 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ప్రవాస తెలుగువారి (ఎన్నారై) పాత్ర మరువలేనిదని, వారి అండతోనే తెలుగుదేశం పార్టీ మిగతా 2 లో

# వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం
### కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం

- గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది
- అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం
- గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు
- భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా




మాచవరం: వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే



### ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు..
## ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిన స్పీకర్ మిగతా 2 లో



## తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

సెప్టెంబర్‌లో సాలకట్ల, అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఉత్సవాల షెడ్యూల్‌తో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ

తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన చైర్మన్ బీఆర్ నాయుడు

# అది ఫాంహౌస్ భావజాలం..
# సభ్యులతో అమలు చేయిస్తున్నారు
### "అసెంబ్లీ వద్ద ఘటన ఆషామాషీగా జరిగింది కాదు

- ఒక తల్లిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం
- సభాపతిపై వ్యాఖ్యలు యావత్ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ
- నిబంధనల ప్రకారం శాసనమండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్: భారాస నాయకత్వం ఫాంహౌస్ భావజాలాన్ని సభ్యులతో అమలు చేయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందున తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై నిబంధనల ప్రకారం శాసనమండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలని, ఘటనపై భారాస అధినేత కేసీఆర్ స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శాసనసభలో మిగతా 2 లో

# గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..
## కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ
### గవర్నర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ

- 1000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదని విమర్శ
- తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులు చేశారని ఫిర్యాదు
- దాడులకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు అందజేత
- రైతు బంధు, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై ఆరోపణ



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. మిగతా 2 లో

# మళ్లీ అదే సెంటిమెంట్‌తో...
# జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు
### 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం

- మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్
- బాపట్ల జిల్లా పర్యూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన
- 2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన
- 'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్




అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని



2లో

## ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు

- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం లేదన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని అసెంబ్లీలో వెల్లడి
- ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వాదనకు తెలంగాణ మద్దతు

### పోలవరాన్ని గోదాట్లో కలిపారు..
## మెగా డీఎస్సీకి అడ్డుపడ్డారు



2లో

- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విభజన కన్నా ఎక్కువ నష్టం జరిగింది
- రాజకీయ కక్షతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు
- హింసను ప్రేరేపిస్తూ గొడ్డలి పార్టీ కుట్రలకు పాల్పడుతోంది
- మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వందల కేసులు వేశారు
- ప్రజల మద్దతుతోనే పోలవరం, అమరావతి నిర్మాణం సాధ్యమవుతోందని ఉద్ఘాటన

నేటి శుభోదయ



## పోలవరాన్ని గోదాట్లో కలిపారు.. మెగా డీఎస్సీకి అడ్డుపడ్డారు

అమరావతి: కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే, 'గొడ్డలి పార్టీ' కుట్రలు పన్నుతోందని, జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర విభజన నష్టాలు, గత ప్రభుత్వ తీరు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా ప్రసంగించారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్ర విభజన కంటే ఎక్కువ నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "రాజకీయ కక్షతో పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదాట్లో కలిపేశారు. కాంట్రాక్టర్‌ను మార్చకుండా ఉంటే 2021కే ప్రాజెక్టు పూర్తయ్యేది. ఇప్పుడు కఠిన పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టు రాష్ట్రాన్ని ఆదుకునేది. గత పాలనలో బయటకు రావాలంటే, మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పేపర్లను ఎవరితోనో, డ్రైవర్లతో దిద్దించి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని సర్వనాశనం చేశారు. కల్తీ మద్యం కారణంగా సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు" అని ఆయన ఆరోపించారు. వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు విరుచుకుపడ్డారు. "ప్రజల సమస్యలపై చర్చించమని అసెంబ్లీకి రమ్మంటే వచ్చే ధైర్యం లేదని మొండికేస్తున్నారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయటకు వస్తే చాలు, ఎక్కడికి వెళ్లినా హింసే. 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి హింసను ప్రేరేపిస్తారు. సామాజిక మాధ్యమాల్లో మా కుటుంబ సభ్యులపై అసభ్యంగా రాతలు రాయిస్తారు. ఒక రాజకీయ పార్టీగా ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో తాను ఎప్పుడూ కఠినంగానే వ్యవహరిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతంలో నక్సల్స్ సిద్ధాంతాన్ని వ్యతిరేకించాను. అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చినా ప్రజల కోసమే పనిచేస్తున్నాను. ముఠా కక్షల విషయంలో మాట వినని నా పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను అరెస్టు చేయించిన చరిత్ర నాది. సీఎంగా నేను సమర్థవంతంగా పనిచేయకపోతే రాష్ట్రానికి నష్టం జరుగుతుంది" అని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఢిల్లీలోనూ సంజీవనిగా పనిచేసిందని, దీనివల్లే రాష్ట్రానికి ఎన్నో నిధులు తెచ్చుకోగలుగుతున్నామని చంద్రబాబు తెలిపారు. పోలవరం, అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామన్నారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును తానే ప్రారంభించానని, ఆ నీటితో ప్రజల ముఖాల్లో ఆనందం చూసినప్పుడు తనకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రయత్నిస్తే, 350 కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని, సరైన ఆధారాలు లేవని కోర్టు కూడా వారిని మందలించిందని గుర్తుచేశారు. గొడ్డలి పార్టీ ఎన్ని కుట్రలు చేసినా బెదిరేది లేదని, ప్రజల కోసమే నిత్యం ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. రూ. 240 కోట్ల వ్యయంతో కోనసీమలో గ్రిడ్ ఆధునీకరణ చేపట్టి 3 ఫేస్ కరెంటు అందిస్తున్నామని, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తూ పాలనను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు కురుక్షేత్ర సంగ్రామంలాంటివి: జగన్

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఈరోజు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవాలని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## గవర్నర్‌ను కలిసిన కేటీఆర్..
## కాంగ్రెస్ సర్కార్‌పై ఫిర్యాదుల వెల్లువ

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ఎమ్మెల్యేల బృందం బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఈ సందర్భంగా వారు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలను గవర్నర్‌కు సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలికొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73,000 కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూరియాను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.

## ఇది బీఆర్ఎస్ సస్పెన్షన్ కాదు..
## ప్రజా సమస్యలపై వేసిన సస్పెన్షన్ వేటు: హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులను ఈ సెషన్ ముగిసేంత వరకు సస్పెండ్ చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సస్పెన్షన్ కు గురైన తర్వాత మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేసిన వేటు కాదని, తెలంగాణ ప్రజల సమస్యలపై విధించిన సస్పెన్షన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ఘటనలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కక్షపూరితంగా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. "ప్రజలేమో 'మా సమస్యలపై మాట్లాడండి' అని అడుగుతుంటే... రేవంత్ రెడ్డి మాత్రం 'సభ నుంచి బీఆర్ఎస్‌ను బయటకు తోసేయండి' అని మార్షల్స్‌ను ఆదేశిస్తున్నారు" అని హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నామనే భయంతోనే ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియంతృత్వం ఎంత పెరిగితే.. ప్రజా తిరుగుబాటు అంత బలపడుతుంది అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

## ఏపీ పర్యాటకానికి కొత్త జోష్.. 10 ప్రాంతాల్లో సీ ప్లేన్ల సందడి!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. రాష్ట్రంలోని కీలక పర్యాటక ప్రాంతాలను జల మార్గాల ద్వారా అనుసంధానించే సీ ప్లేన్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు స్కైహోప్ ఏవియేషన్, మారిటైం ఎనర్జీ హెలి ఎయిర్ సర్వీసెస్ (మె హెయిర్) సంస్థలు ముందుకు రాగా, కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ వాటి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రాంతాలను గుర్తించారు. విజయవాడ (బెర్మ్ పార్క్), శ్రీశైలం, విశాఖపట్నం, తిరుపతి (రాయలచెరువు), సూర్యలంక, గండికోట, కాకినాడ, అరకు (జోలాపుట్), లంబసింగి (తాజంగి రిజర్వాయర్), పోలవరంలలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో వాటర్‌డ్రోమ్‌ల (మినీ విమానాశ్రయాలు) నిర్మాణానికి రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) త్వరలో టెండర్లు పిలవనుంది. ఒక్కో వాటర్‌డ్రోమ్ నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఆపరేటర్లుగా సంస్థలు ముందుకు రావడంతో, వాటర్‌డ్రోమ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే ఆయా సంస్థల ప్రతినిధులు ఈ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. గతేడాది విజయవాడలోని బెర్మ్ పార్కు నుంచి శ్రీశైలం వరకు నిర్వహించిన ట్రయల్ రన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా సీ ప్లేన్‌లో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ ప్రయోగం కార్యరూపం దాల్చనుంది. అయితే, అన్ని ప్రాంతాల్లో ఒకేసారి కాకుండా డిమాండ్‌ను బట్టి దశలవారీగా సేవలను ప్రారంభించనున్నారు. తొలి దశలో విజయవాడ, శ్రీశైలం, విశాఖపట్నం, లంబసింగి, సూర్యలంక, కాకినాడలో సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 'ఉడాన్' పథకం కింద ఆర్థిక చేయూత అందించనుంది. ప్రయాణికుల నుంచి ఆదరణ పెరిగే వరకు, ఆపరేటర్లకు సంభవించే నష్టాలను భర్తీ చేసేందుకు లోటు భర్తీ నిధి (వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ - వీజీఎఫ్) కింద తోడ్పాటు అందిస్తుంది. రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుండటంతో సీ ప్లేన్లకు మంచి ఆదరణ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఇప్పటికే కేరళ, గుజరాత్‌లలో ఉడాన్ పథకం కింద సీ ప్లేన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు వాటి సరసన ఆంధ్రప్రదేశ్ కూడా చేరనుంది. ఈ వాటర్‌డ్రోమ్‌లను కేవలం సీ ప్లేన్లకే కాకుండా, ఇతర పర్యాటక బోట్ల అవసరాలకు కూడా వినియోగించుకునేలా డిజైన్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలదే కీచకపర్వం..
## వీడియో విడుదల చేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్: బీఆర్ఎస్‌ఎమ్మెల్యేలు సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలపట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై వీడియోను ఆమె విడుదల చేశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవలక్ష్మీలను వెనక నుంచి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్ రెడ్డి తోసేయడంతోపాటు.. గంగుల కమలాకర్ మహిళా ఎమ్మెల్యేలను వెనకనుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారని తెలిపారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన మంత్రి సీతక్క.. ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చారని... అలా చొరబడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారని తెలిపారు. నవీన్ రెడ్డి నెట్టుకుంటూ పోయినప్పుడు ఆ మహిళా ఎమ్మెల్యేలు అయ్యో అని అరిచారని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలను వెనక నుంచి తోసిన గంగుల కమలాకర్, సుధీర్‌రెడ్డిలది కీచకపర్వమని విమర్శించారు.

## ఎన్నారైల అండతోనే గెలిచాం.. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొండంత బలమిచ్చారు

అమరావతి: 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ప్రవాస తెలుగువారి (ఎన్నారై) పాత్ర మరువలేనిదని, వారి అండతోనే తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలుగుజాతిని ప్రపంచ యవనికపై నంబర్ వన్ స్థానంలో నిలిపే బాధ్యతను అందరం కలిసికట్టుగా తీసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో కూడా ఎన్డీయే కూటమిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎన్నారై టీడీపీ సెంట్రల్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యాయ్యారు. ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైన సభ్యులతో ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. గ్లోబల్ ఎన్నారై టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ పి. గురురాజా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచంలో తెలుగువారు లేని దేశం లేదు. ఏ దేశానికి వెళ్లినా కనీసం 20 మంది తెలుగువాళ్లు మనకు కనిపిస్తారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్. ఆయన రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి, చదువుకున్న వారికి, మేధావులకు అవకాశాలు కల్పించారు. ఆయన ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో 50 శాతం స్థానాల్లో యువత గెలుపొందగా, ఏడుగురు ఎన్నారైలకు టీడీపీ అవకాశం కల్పించింది. వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి కావడం మనందరికీ గర్వకారణం" అని వివరించారు.

కష్టకాలంలో ఎన్నారైలే కొండంత బలం

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూశారు. ఆనాడు అమరావతి ఉద్యమానికి ఎన్నారైలు అండగా నిలిచారు. వారిపై అక్రమ కేసులు పెట్టినా భయపడలేదు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు 50 దేశాల్లోని 200 నగరాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి తమ గళాన్ని వినిపించారు. ఆ సమయంలో 'మనకు ఈ రాజకీయాలు అవసరమా' అని నా భార్య బ్రాహ్మణి నన్ను ప్రశ్నించింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మీరు నిర్వహించిన 'ఐయామ్ విత్ సీబీఎన్' కార్యక్రమం మా కుటుంబానికి కొండంత బలాన్నిచ్చింది. మళ్లీ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పాన్ని బలపరిచింది. ఎంతోమంది ఎన్నారైలు వేల డాలర్లు ఖర్చుపెట్టుకుని ఓటు వేయడానికి రాష్ట్రానికి వచ్చారు. ఉద్యోగాలకు సెలవులు పెట్టి గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్యపరిచారు. మీ కృషితోనే ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడింది" అని లోకేశ్ భావోద్వేగంగా ప్రసంగించారు.

### ఎన్నారైలు.. అత్యంత నమ్మకమైన భారతీయులు

ఎన్నారైలు అంటే 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' అని అభివర్ణించిన లోకేశ్, వారు మంచి ఉద్యోగాలు చేస్తున్నా నమ్ముకున్న పార్టీ కోసం, తెలుగుజాతి కోసం నిలబడ్డారని ప్రశంసించారు. "విదేశాల్లో ఉంటూ కూడా మీ పిల్లలకు అద్భుతమైన తెలుగు నేర్పిస్తున్నారు. సొంత గ్రామాలపై మమకారం, సేవాభావంతో మీరు చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మీ నిబద్ధతకు హృదయపూర్వక నమస్కారాలు" అని అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా తెలుగువారికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఉత్తరాఖండ్ వరదలు, ఉక్రెయిన్ యుద్ధం, నేపాల్ సంక్షోభం సమయంలో ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి తెలుగువారిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చిన ఘనత చంద్రబాబుదని తెలిపారు.

చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు.. నిరసనకు పిలుపు

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయిందని లోకేశ్ గుర్తుచేశారు. "దొంగ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత రూ.300 కోట్లు, చివరికి రూ.3 కోట్లకు తగ్గించారు. కానీ ఒక్క రూపాయి అవినీతిని కూడా నిరూపించలేకపోయారు. ఐటీ, ఈడీ, కోర్టులు క్లీన్‌చిట్ ఇచ్చాయి. ఆయన ఏ తప్పూ చేయలేదు. ఆయన అభివృద్ధి చేసిన ప్రాంతంలోనే ఆయన్ను జైల్లో నిర్బంధించారు. ఆ 53 రోజులు మనమంతా పోరాడాం. ఆ అక్రమ నిర్బంధానికి గుర్తుగా ఈ రోజు రాత్రి అందరూ తమ ఇళ్లలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపాలి" అని పిలుపునిచ్చారు.

### పార్టీ బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి

ఎన్నారైలు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, తాము పనిచేస్తున్న కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని లోకేశ్ కోరారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఎన్నారై సభ్యత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ 'మై టీడీపీ యాప్' ద్వారా అనుసంధానం కావాలని సూచించారు. "ఏ దేశంలో పది మంది తెలుగువారు ఉన్నా అక్కడ ఎన్నారై టీడీపీ కమిటీ ఉండాలి. రాబోయే 30 రోజుల్లో కమిటీల నియామకాన్ని పూర్తిచేయాలి. కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలి" అని దిశానిర్దేశం చేశారు.

## అది ఫాంహౌస్ భావజాలం.. సభ్యులతో అమలు చేయిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

నిబంధనల ప్రకారం శాసనమండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని, ఘటనపై భారాస అధినేత కేసీఆర్ స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శాసనసభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఉపముఖ్యమంత్రి సభలో మాట్లాడారు. "అసెంబ్లీ వద్ద ఘటన ఆషామాషీగా జరిగింది కాదు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలున్నాయి. శాసనసభ సమావేశాలకు ముందు రోజు ఫాంహౌస్‌లో భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. అక్కడి భావజాలం ఆధారంగానే కొందరు భారాస సభ్యులు ప్రవర్తించారు. గత భారాస ప్రభుత్వ హయాంలోనే సభలోకి బ్యాడ్జీలు తీసుకురావొద్దని, ప్రదర్శనాత్మక గుర్తులున్న దుస్తులు ధరించరాదని రూల్ బుక్‌లో పొందుపరిచారు. వారు రూపొందించిన నిబంధనలను అమలు చేస్తున్న సభాపతిని పరుష పదజాలంతో దూషించడం ఎంత వరకు సమంజసం. ఇది దళిత వర్గాలకు సంబంధించిన అంశం కాదు. తెలంగాణ సంస్కృతి, సంస్కారం, మహిళల పట్ల గౌరవానికి సంబంధించిన సమస్య. ఒక తల్లిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం. సభాపతిపై వ్యాఖ్యలు యావత్ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. ఇది ఒక వ్యక్తికి జరిగిన అవమానం కాదు. మొత్తం చట్టసభకు జరిగిన అవమానం. స్పీకర్‌ను 'దళిత స్పీకర్'గా చూడటం సరికాదు. ఆయన మొత్తం శాసనసభకే సభాపతి. భారాస పాత భూస్వామ్య, ఫ్యూడల్ మనస్తత్వాన్ని మరిచిపోలేదు. ప్రజాస్వామ్యం, తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వంపై దాడి చేసే శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారాసను శాసనసభలోనే కాదు.. ప్రతి గ్రామంలోనూ ప్రజలు దూరంగా ఉంచాలి" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ఆత్మగౌరవమే మా అలంకారం: మంత్రి దామోదర్

భావప్రకటన స్వేచ్ఛ అంటే ఒకరి తల్లిని అవమానించే హక్కు కాదు.. విమర్శించే హక్కు అంటే ఒకరి కులాన్ని కించపరచడం కాదని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "రాజకీయాల్లో విమర్శలు, అభిప్రాయ భేదాలు సహజం. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను అవమానించడం అత్యంత దిగజారుడుతనం. తప్పు జరిగినప్పుడు పశ్చాత్తాపం వ్యక్తం చేయడం, క్షమాపణ చెప్పడం కనీస సంస్కారం. ఘటన జరిగి సుమారు 30 గంటలు గడిచినా వారిలో స్పష్టమైన పశ్చాత్తాపం కనిపించకపోవడం బాధాకరం. మాకు అవమానాలు, పోరాటాలు కొత్తకాదు. ఆత్మగౌరవంతో ఇక్కడి వరకు వచ్చాం. ఆత్మగౌరవమే మా అలంకారం. అదే మా స్ఫూర్తి" అని పేర్కొన్నారు.

స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన దూషణలను ఖండిస్తూ సభ తీర్మానం..

"శాసనసభ ప్రాంగణంలోని గేట్ నంబరు-3 సమీపంలో ఈ నెల 7న భారాస ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. ఇది తెలంగాణ శాసనసభ గౌరవం, హక్కులు, సంస్థాగత సమగ్రతకు విఘాతం కల్గించే చర్య. తమ పార్టీ సభ్యుల అనుచిత ప్రవర్తనకు ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్‌రావు బాధ్యత వహించి సభ హుందాతనం పరిరక్షించేందుకు స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సభ తీర్మానిస్తోంది. అదే విధంగా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలు ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్నందున తీర్మానం ప్రతిని, సభ ముందు ఉంచిన ఘటనకు సంబంధించిన ఆధారాలతో శాసనమండలి ఛైర్మన్‌కు పంపించాలని సభ తీర్మానిస్తోంది. ఈ విషయంలో నిబంధనలకు అనుగుణంగా శాసనమండలి ఛైర్మన్ తదుపరి చర్యలు తీసుకోవాలి" అని మంత్రి సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభ తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు ఈ అంశంపై సత్తుపల్లి, పాలకుర్తి ఎమ్మెల్యేలు రాగమయి, యశస్వినిరెడ్డిలు మాట్లాడుతూ మహిళా అధికారులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చొప్పదండి, ఖైరతాబాద్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, దానం నాగేందర్ మాట్లాడారు.

## ఇరాన్‌కు అణ్వాయుధం దక్కే ఛాన్సే లేదు: ట్రంప్

ఢిల్లీ: ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని సాధించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఆ దేశం అణ్వస్త్ర తయారీ దిశగా అడుగులు వేయకుండా తాము కఠిన చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే ఆంక్షల రూపంలో వారిని కట్టడి చేశామని ఆయన పేర్కొన్నారు. వాషింగ్టన్‌లో మంగళవారం జరిగిన 'స్టీల్ అక్రాస్ అమెరికా' కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. "ఒక దేశం అణ్వాయుధాన్ని సాధించాలని భావించి, ఆ లక్ష్యానికి అత్యంత చేరువగా వెళ్లింది. కానీ, ఇప్పుడు ఆ అవకాశం వారికి లేదు. వారికి అణ్వాయుధం ఎప్పటికీ దక్కదు" అని ఇరాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై విధించిన ఆంక్షలు అత్యంత శక్తిమంతంగా, సమర్థవంతంగా పనిచేశాయని, ఈ స్థాయిలో విజయం లభిస్తుందని ఎవరూ ఊహించలేదని ఆయన అమెరికా సైన్యాన్ని ప్రశంసించారు. సెప్టెంబర్ 11 ఉగ్రదాడుల 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడుల్లో అసువులు బాసిన సుమారు 3 వేల మందిని స్మరించుకుంటూ ట్రంప్ ప్రసంగం సాగింది. ఈ సందర్భంగా వరల్డ్ ట్రేడ్ సెంటర్ సౌత్ టవర్ శిథిలాల నుంచి వెలికితీసిన 16,000 పౌండ్ల ఉక్కు దూలాన్ని ప్రదర్శించారు. ఉగ్రదాడుల సమయంలో ప్రజలను కాపాడే క్రమంలో ప్రాణత్యాగం చేసిన ఫైర్‌ఫైటర్ జెఫ్రీ పలాజో గౌరవార్థం.. కోస్ట్ గార్డ్‌కు చెందిన ఓ నూతన నౌకకు ఆయన పేరు పెట్టనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదే కార్యక్రమంలో 'ది మ్యాన్ ఇన్ ది రెడ్ బందానా'గా గుర్తింపు పొందిన వెల్లెస్ క్రౌథర్‌కు మరణానంతరం అమెరికా అత్యున్నత పౌర పురస్కారం 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్'ను అందజేశారు. ఆయన తరఫున తల్లి అలీసన్ క్రౌథర్ ఈ గౌరవాన్ని స్వీకరించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై
## మళ్లీ అఘాయిత్యాలు.. ఇద్దరి దారుణ హత్య

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు ఆందోళనకరంగా మారుతున్న వేళ.. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉంది. తాజా ఘటనలతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 45 ఏళ్ల హిందూ స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తా హత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి 8.30 గంటలకు మహాదేవ్‌పూర్ బజార్‌లోని తన నగల దుకాణం నుంచి ఇంటికి బయలుదేరాడు. రాత్రి 9 గంటల సమయంలో దులాల్‌పారా ప్రాంతంలోకి రాగానే కొందరు దుండగులు అతడిని అడ్డుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం అతడి వద్ద ఉన్న బంగారం, 7 లక్షల బంగ్లాదేశీ టాకాలను దోచుకుని పారిపోయారు. తీవ్రంగా గాయపడిన దత్తాను కుటుంబ సభ్యులు, స్థానికులు రాజ్‌షాహీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దత్తా మృతి చెందారు. ఇది కేవలం దోపిడీ ఘటననా? మరేదైనా కక్ష ఉందా? అన్నది ఇంకా తేలలేదని మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఓసీ ఒమర్ ఫరూక్ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు. కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల హిందూ మహిళ రాణి సుశీల్ హత్యకు గురైంది. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో హోనాక్ యూనియన్‌లోని తన ఇంట్లో ఆమె వంట చేస్తోంది. దొంగతనం కోసం ఓ గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. అతడిని గమనించిన రాణి కేకలు వేయడంతో ఆమె ముఖాన్ని పట్టుకుని పలుమార్లు కత్తితో పొడిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చకారియా ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటి తర్వాత మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలకు కొన్ని రోజుల ముందే రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురయ్యారు. బంగ్లాదేశ్‌లో హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజా హత్యలు మరింత కలకలం రేపుతున్నాయి.

## తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల
## తేదీలు ఖరారు.. బుక్‌లెట్ విడుదల

తిరుపతి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఖరారు చేసింది. 2026 సంవత్సరానికి గాను సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఇప్పటి నుంచే ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబరు 15న సీఎం చంద్రబాబు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పాలకమండలి సభ్యులు బుధవారం తిరుమలలో ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే వాహన సేవలు, ఇతర ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు సులభంగా తెలియజేసేందుకు దీనిని రూపొందించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కూడా బ్రహ్మోత్సవాల వివరాలను పంచుకున్నారు. టీటీడీ ప్రకటనతో శ్రీవారి భక్తుల్లో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది.

## ఈ20 ఇంధనంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం
## కీలక ప్రకటన.. కేంద్రానికి మద్దతు

హైదరాబాద్: ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆయన శాసనసభలో వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాలు పాడవుతున్నట్లు వాహన యజమానుల నుంచి గానీ, ఆటోమొబైల్ రంగ నిపుణుల నుంచి గానీ రవాణా శాఖ దృష్టికి ఎటువంటి సమాచారం రాలేదని మంత్రి తెలిపారు. "ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి మా వద్ద ఎటువంటి ప్రతికూల నివేదికలు లేవు. అందువల్ల, దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసే లేదా నియంత్రణ చర్యలు చేపట్టే ఆస్కారం లేదు" అని ఆయన వివరించారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వ వైఖరితోనే ఏకీభవించారు. గత జూలైలో కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి సైతం లోక్‌సభలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ కలిపిన ఇంధనంతోనే నడుస్తున్నాయని, ఇంజన్ వైఫల్యాలపై ఎటువంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని ఆయన వెల్లడించారు. గతంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్), ఈ20 ఇంధనంలోని అధిక తేమ, క్లోరైడ్ స్థాయిల వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. అయితే, ఈ అంశంపై మరింత ధ్రువీకరణ అవసరమని పేర్కొంటూ తదనంతరం ఆ లేఖను ఉపసంహరించుకుంది. ప్రస్తుతం అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు ఎలాంటి ముప్పు లేదనే అభిప్రాయంతో ఉన్నాయి.

## వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం

మాచవరం: వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు. భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా. పటిష్టంగా రీసర్వే చేసి.. అత్యుత్తమ టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం... వచ్చే మార్చి లోపు 56 లక్షల మందికి అందజేస్తాం. పాలన అంటే సచివాలయంలో ఉండటం కాదు. ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని పాలసీలు తెచ్చి న్యాయం చేయాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజలతో మాట్లాడేందుకే నా పర్యటనలు. పేదల సేవలో పునీతమయ్యేందుకు సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలు. ప్రజలంతా గౌరవప్రదంగా జీవించే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది. పీ4 పథకం తెచ్చి పేదలను ఆదుకునే కార్యక్రమం చేపట్టాం. పిల్లలే సంపద.. పిల్లలు లేకపోతే యంత్రాలకు సేవ చేయాల్సి వస్తుంది.

## మళ్లీ అదే సెంటిమెంట్‌తో...
## జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.ఓ'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

# చింతూరు సబ్ కలెక్టర్ గా చిట్టపులి నరేంద్ర పడాల్



చింతూరు, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: చింతూరు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ గా నరేంద్ర పడాల్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నరేంద్ర పడాల్ 2024 బ్యాచ్ కి చెందినవారు. ఐఏఎస్ శిక్షణలో భాగంగా 2025 ఏప్రిల్ నుండి చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్గా ( అండర్ ట్రైనింగ్) విధులు నిర్వహించారు. మారుమూల గిరిజన ప్రాంతంలో పుట్టి పెరగడం వల్ల చింతూరు ఏజెన్సీ పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై నరేంద్ర పడాల్ కు మంచి అవగాహన ఉంటుందని, సమస్యల పట్ల పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

# 'పాడనా తెలుగు పాట' పోటీలు 16 ఏళ్ల లోపు పిల్లలకు ఆహ్వానం



ఒంగోలు, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: ఆంధ్ర సారస్వత పరిషత్తు (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో డిసెంబర్ 5, 6 తేదీల్లో ఒంగోలులోని 'నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్' ప్రాంగణంలో "నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు - బాలలు" వైభవంగా జరగనున్నాయి. ఈ మహాసభల్లో భాగంగా 'దివ్యశ్రీ డా. భానుమతి రామకృష్ణ వేదిక'పై 16 ఏళ్ల లోపు బాలబాలికలకు 'పాడనా తెలుగు పాట' అనే కరాయోకే గీతాల పోటీని నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు.పోటీ వివరాలు అండ్ నిబంధనలు:అర్హత: 16 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలు. మాధ్యమం: కరాయోకే పద్ధతిలో పాటలు పాడాల్సి ఉంటుంది.పాటల రకం: తెలుగు సాహిత్యం, సంగీత విలువలు ఉన్న పాటలను మాత్రమే ఎంచుకోవాలి. అశ్లీలమైన లేదా జాతీయ సమైక్యతకు భంగం కలిగించే పాటలకు అనుమతి లేదు.?ప్రాథమిక ఎంపిక: పోటీదారులు కరాయోకే ద్వారా రెండు పాటలను రికార్డ్ చేసి, సెప్టెంబర్ 30 లోపు ంతీఅజఅనఝయజ8ఏస్త్రఝఅశ్రీ.ఝీఎ అనే ఈమెయిల్ ద్వారా జొన్నలగడ్డ వల్లీ శ్రీవిద్యకు పంపించాలి.ఫలితాలు: ప్రాథమిక పరిశీలనలో ఎంపికైన వారికి అక్టోబర్ 15 లోపు సమాచారం అందిస్తారు.ముఖ్య వేదికపై: ఎంపికైన పోటీదారులు ప్రధాన వేదికపై సోలో (ఒంటరిగా), యుగళ (డ్యూయెట్) గీతాలను ఆలపించాల్సి ఉంటుంది. సౌకర్యాలు అండ్ బహుమతులు: ఎంపికైన అభ్యర్థులకు నిర్వాహకులు స్థానిక డార్మిటరీ వసతి, రవాణా సౌకర్యాన్ని కల్పిస్తారు. అలాగే వేదికపై విజేతలను ప్రశంసా పత్రం, శాలువా మరియు పతకంతో ఘనంగా సత్కరించనున్నట్లు కార్యదర్శి శ్రీ రెడ్డప్ప ధవేజి, సమన్వయకర్తలు డా. కే మురళీధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం డా. గజల్ శ్రీనివాస్ (ఫోన్ నెంబర్: 9849013697) ను సంప్రదించవచ్చు.

# రాజమహేంద్రవరంలో రెపరెపలాడిన బీజేపీ 100 జెండాలు..!

**మన ఊరు -- మన జెండా పండుగలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు..**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 09: నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో మంగళవారం నిర్వహించిన, మన ఊరు -- మన జెండా 100 జెండాల పండుగ ఘనంగా జరిగింది. ఒకే రోజు నగరంలోని వివిధ ప్రాంతాల్లో 100 జెండాలను ఎగురవేసి దేశభక్తి, జాతీయ భావనను చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పాల్గొని, పలు వార్డులోని జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహించనున్న సేవా సంకల్ప అభియాన్ కు స్వాగతం పలుకుతూ ఈ 100 జెండాల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిన ప్రయోజనాల వివరాలను ప్రజలకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. జాతీయ జెండా దేశ ఐక్యతకు, పార్టీ జెండా ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. దేశాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మన ఊరు -- మన జెండా వంటి కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు పార్టీ కార్యకర్తలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, దేశభక్తి భావనను బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యత, జాతీయ స్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఒకే రోజు 100 జెండాలను ఎగురవేసే వినూత్న కార్యక్రమం రాజమహేంద్రవరం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. జనసంఘ్ కాలం నుంచి పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన పూర్వ కార్యకర్తలను స్మరించుకుంటూ, వారి త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని, పిలుపునిచ్చాయి. అనంతరం నిర్వహించిన ర్యాలీలో రాష్ట్ర అగ్రనాయకులతో కలిసి పాల్గొని, కంబాల చెరువు వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గోకవరం, కోరుకొండ, సీతానగరం, రాజానగరం పలు మండలాల నుంచి కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా రాజమండ్రి తరలి వెళ్లి, కార్యక్రమంలో పాల్గొన్నారు...



# రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడిగా జె.శివప్రసాద్ ఎంపిక

**రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జె. శివప్రసాద్**



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 09 నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడిగా అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె. శివప్రసాద్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జె శివ ప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కి, అలాగే తన ఎంపికకు పూర్తి సహకారం అందించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కి రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు ఎ.క్రిష్ణ మోహన్ కి, అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో తాను చేసిన సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తనను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడిగా నియమించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ గోనుగుంట్ల కోటేశ్వరరావు సంచాలకులు కృష్ణమోహన్, జిల్లా చైర్మన్ వడ్డే వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లా గ్రంథాలయ అధికారులకు, సిబ్బందికి కూడా కృతజ్ఞతలు తెలిపారు

# కుష్టు వ్యాధి అవగాహన పోస్టర్స్ విడుదల చేసిన డి యం ఎచ్ ఓ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు




అనంత పురం సెప్టెంబర్ 09 ప్రజా వాణి : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించడం లో భాగంగా ప్రజల అవగాహన కోసం పోస్టర్స్ , పాంప్లెట్స్ ను జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్ టి బి కార్యక్రమ అధికారి డాక్టర్ బి జయలక్ష్మి ప్రోగ్రామ్ అధికారులతో కలిసి విడుదల చేశారు,ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది చేత ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానిత కేసులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపి వైద్యుల చేత వ్యాధి నిర్ధారింపజేసి వెంటనే ఉచితంగా ఎం డి టి మందులను అందించడం జరుగుతుందని తద్వారా వ్యాధి ని నివారించవచ్చని అలాగే కుష్టు వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యం ను కూడా నిర్మూలించవచ్చని తెలియజేశారు.కావున జిల్లాలోని వైద్య సిబ్బంది 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మీ మీ ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వైద్యం అందించాలని,అలాగే వైద్య సిబ్బందికి వైద్య అధికారులుశిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ శివారెడ్డి,పారామెడికల్ అధికారి నాగన్న, డిపిఎమ్ఓ లు రామదాస్ ,తిప్పేస్వామి పాల్గొన్నారు ,

# శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఘనంగా నూతన నంది విగ్రహ ప్రతిష్ట

**అర్చకులు వేద మంత్రోచ్చారణలతో నంది విగ్రహానికి విశేష పూజలు చేసి ప్రాణ ప్రతిష్టాపన**

**-కన్నుల పండుగగా జరిగిన నంది విగ్రహ ప్రతిష్ట**

**అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని నందీశ్వరుడిని దర్శించుకున్నా భక్తులు,శివభక్త బృందాలు**



గుడివాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ: బొమ్ములూరు శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతన నంది విగ్రహ ప్రతిష్టా మహోత్సవం కనులపండువగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ అర్చకులు పాండు స్వామి,భారతుల రమణమూర్తి,ఇరంకి పవన్ శర్మ వేద మంత్రోచ్చారణలు,ప్రత్యేక హోమాలు మరియు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి నంది విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠాపన గావించారు. శివాలయంలో భక్తుల సౌకర్యార్థం,దైవదర్శనం మరింత పరిపూర్ణంగా ఉండేందుకు నూతన నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని,ఈ మేరకు దాతలు డాక్టర్ ఎల్. రాజకుమార్ దంపతులు ముందుకు వచ్చి తమ స్వంత ఖర్చులతో ఈ సుందరమైన నంది విగ్రహాన్ని విరాళంగా అందించారు.?దాతలు డాక్టర్ రాజకుమార్ దంపతులు చేసిన ఈ ధర్మ కార్యానికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో స్థానిక భక్తులు,శివభక్త బృందాలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని, నందీశ్వరుని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు స్వామి,భారతుల రమణమూర్తి,చైర్మన్ లింగం జానకిరామ్ ప్రసాద్, డాక్టర్ అనుదీప్, ఈవో శిరీష,శొంఠి కిరణ్, స్వామి వారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె శివప్రసాద్ కు సన్మానం చేసిన ఉద్యోగులు

**రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు జీ ఓ ఆర్ టి**



అనంత పురం సెప్టెంబర్ 09 నేటి శుభోదయ : .నెంబర్. 159 మేరకు ఆంధ్రప్రదేశ్ లోని 13 మంది జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శులలో ఒకరిని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యునిగా నియమించాల్సి ఉండగా అందులో అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అయిన శివ ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ మెంబెర్ గా నియమించడం పట్ల అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పి కమ్మన్న, ప్రతాప్ రెడ్డి, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, ఏ ఎమ్ శ్రీపతి,జయరాం, గోవిందు, ఖాజామోడీన్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఆర్ ఎస్ రాజు, రామాంజినమ్మ, కిరణ్, జీవన మొదలగు వారు ఘనంగా సన్మానించారు.

# మానసిక దివ్యాంగుల చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్, మరియు విద్యాసామాగ్రి అందజేసిన గుడివాడ పట్టణ ఆర్. కె వారియర్స్.



గుడివాడ, సెప్టెంబర్ 8 నేటి శుభోదయ : పట్టణ స్థానిక చౌదరి పేటలో శిరీష మానసిక దివ్యాంగుల పిల్లల ఫౌండేషన్ లో ఉన్న చిన్నారులకు స్కూల్ బ్యాగులు, మరియు విద్యాసామాగ్రి, అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఆర్కే వారియర్స్. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ సమాజమే దేవాలయంగా భావిస్తూ, మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా ఈరోజు మానసిక దివ్యాంగుల చిన్నారులకు మా వంతు సహాయం గా వారికి కావలసిన స్కూలు బ్యాగులు, విద్య సామాగ్రి అందజేయడంతో ఆ చిన్నారుల మొహంలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషకరంగా ఉందని, అన్ని దానాల్లో కన్నా విద్యా దానం చాలా గొప్పది అని, దయచేసి మన గుడివాడ పట్టణ పరిసర ప్రాంతాల్లో చదువుకోడానికి ఎవరైనా ఇబ్బంది పడుతూ ఉంటుంటే వారికి మన వంతు సహాయం చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు..! ఇక్కడ ఉన్న చిన్నారులకు మంచి ఏదో, చెడేదో తెలియని పరిస్థితుల్లో ఉంటారని, అలాంటి చిన్నారులని గుడివాడ పట్టణంలో ఉన్న శిరీష ఫౌండేషన్ లో చేర్పించి వారికి ఆలన పాలన చూస్తున్న యాజమాన్యానికి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ, ఇలాంటి చిన్నారులకు మానవత్వంతో ప్రజలందరూ సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, అయ్యప్ప, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# గర్భిణీలు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి




అమరావతి, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: గర్భిణీలు గర్భధారణ సమయంలో తీసుకునే జాగ్రత్తలు, పాటించే ఆరోగ్య నియమాలపైనే శిశువు ఆరోగ్యం, ఎదుగుదల ఆధారపడి ఉంటుందని సత్తెనపల్లి ఎల్ఐసీ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంచాల రమేష్ అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం అమరావతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)కు వివిధ వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మాతృ వందన/మాతృత్వ సంబంధిత మాతృ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీలకు ఈ పోషకాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి గుంటూరుకు చెందిన పురమ వీర రాఘవమ్మ సహకారం అందించారు. ఈ సందర్భంగా సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. రాహుల్ మాట్లాడుతూ గర్భిణీలు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, తల్లి మరియు శిశువు ఆరోగ్యం కోసం నిర్ణీత సమయాల్లో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ భవనాసి రమ్య మాట్లాడుతూ గర్భిణీలకు పోషకాహారం అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటీ అనిల్ కుమార్‌తో పాటు షేక్ సుభాని, కోలేటి వెంకటేష్, సీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ పూదోట లిల్లీ రోజారాణి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎస్. టి. కమిషన్ చైర్మన్



అనంతపురం బ్యూరో సెప్టెంబరు:9 నేటి శుభోదయ : రాష్ట్రంలోని గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కరించ డమే ఎస్. టి. కమిషన్ ముఖ్య లక్ష్యం అని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి తెలిపారు. జిల్లా పర్యటన భాగంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలను పర్యటిస్తూ తండాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు. నిన్నటి రోజున శ్రీ సత్య సాయి జిల్లా లోని కదిరి ,నల్లచెరువు, ముదిగుబ్బ మండలాల్లో పర్యటించడం జరిగిందని ముఖ్యంగా తండావాసులు ఆయా తాండాలలో తాగునీటి సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని బోర్లు వేసిన కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయినందున నీటి కొరత ఏర్పడుతుందని అలాగే తమ కాలనీలకు రోడ్డు తదితర మౌలిక సదుపాయాలు సరిగా లేవని తమ దృష్టికి విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ట్యాంకర్ల రూపంలో తాత్కాలికంగా చర్యలు తీసుకొని నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. అలాగే ఎల్ నినో వర్ష బావ పరిస్థితుల వల్ల సకాలంలో వర్షాలు లేక రైతులు పెట్టిన పంటలు చేతికి అందక తీర నష్టం జరుగుతుందని అందువల్ల రైతులను కూలీలను ఆదుకోవాలని కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వారు కోరుతున్నట్లు ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ గా తాను సమస్యలను పరిశీలించి పై విషయాలపై స్పందిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అంతేగాక భూ వివాద సమస్యలు కూడా ఉన్నాయని, పట్టాల మంజూరులో పలు నిరు పేద గిరిజన కుటుంబాలకు అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని, గిరిజన ప్రజలకు సంబంధించి స్మశాన వాటికలు కూడా లేవని, అక్రమ కేసులు రద్దు చేయాలని తదితర ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టిని సారించి గిరిజన ప్రజలు ఎదుర్కొంట్రా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగంలోకి రావాలని ఈ విషయంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని అలాగే అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేయాలని ఎస్టి కమిషన్ చైర్మన్ సూచించారు. కమిటీ సభ్యులు పి. వెంకటప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్టీ కమిషన్ ద్వారా క్షేత్రస్థాయిలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయా పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అదే అంశాలను పరిశీలిస్తోందని తెలిపారు.ప్రభుత్వ శాఖ అధికారులు కూడా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అర్హులకు అన్యాయం జరిగినట్లు రుజువైతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గిరిజన విద్యా సంస్థల నిర్వహణ, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులు కె. మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పేద గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆయా సమస్యల పై తక్షణమే స్పందించి ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో ప్రేమాశీథ్ కుమార్, డి టి డబ్ల్యూ శ్రీనివాసరావు, అర్బన్ తాసిల్దార్ డి .రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి గిరిజన ప్రజల నుండి పలు సమస్యలతో కూడినఅర్జీలను కమిషన్ బృందం స్వీకరించింది.

# శ్రీ కనకదుర్గమ్మ వారి నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-హైదరాబాద్ లోని ప్రగతినగర్ కు చెందిన శరధి వల్లభజోస్యుల ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి రూ. 1,00,000/- నిత్యాన్నదాన పథకానికి విరాళంగా సంబంధిత ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రం, లడ్డు ప్రసాదాలను అందజేసారు.

## విజయవాడలో అమృత్ కేంద్ర బృందం పర్యటన



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు చెందిన అమృత్ కేంద్ర బృందం బుధవారం నగరంలో పర్యటించింది. ఈ సందర్భంగా అమృత్, వీశీఎఖూ టెక్నికల్ కన్సల్టెంట్ డా. అవినాష్ కె. వర్మ, డిప్యూటీ అడ్వైజర్ విపిన్ కుమార్ పటేల్‌లతో కూడిన కేంద్ర బృందం ఆర్.ఎల్. నగర్‌లోని సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, రాణిగారితోటలోని ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హెచ్ బి కాలనీ లోగల అమృత్ పార్క్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతి, నిర్వహణ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ పి సత్యకుమారి ఆధ్వర్యంలో అమృత్ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. ప్రాజెక్టుల పురోగతి, నిర్మాణ నాణ్యత, సాంకేతిక అంశాలు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై అధికారులు కేంద్ర బృందంతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల అభివృద్ధి, మురుగునీటి శుద్ధి, తాగునీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో అమృత్ పథకం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టుల పనులు నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటనలో ాూఖభీ×ణజ,ాణవీజ బృందం లో మొహమ్మద్ ఖుట్టో, టీం లీడర్ సౌత్ రీజియన్, వి.జయ ప్రకాష్, డిప్యూటీ టీం లీడర్ నార్త్ రీజియన్, విఎంసి సూపరింటెండింగ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్)కె. దుష్యంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హోటళ్లపై ముమ్మర తనిఖీలు పరిశుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్లపై జరిమానాలు

-- నోటీసులు జారీ



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ప్రజారోగ్య విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేటీ రోడ్డు, బీఆర్‌పీ రోడ్డు,ప్రాంతాల్లో గల పలు హోటళ్లను, మరియు గవర్నర్‌పేటలో గల హోటల్ శ్రీనివాస్, చింతల వారి భోజనం, అయితే బిర్యానీ లలో అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మినర్వా హోటల్, వెజిట్రీట్ హోటల్, మదీనా హోటల్ తదితర హోటళ్లను పరిశీలించగా, కిచెన్ గదుల్లో టైల్స్ లేకపోవడం, గోడలు, ఇతర ప్రదేశాల్లో బూజు ఏర్పడటం, అపరిశుభ్రమైన వాతావరణం నెలకొని ఉండటం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. అదేవిధంగా నాణ్యమైన తాగునీటిని వినియోగించకపోవడం, మురుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పరిశుభ్రత ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార తయారీ, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని హోటల్ యాజమాన్యాలపై అధికారులు చర్యలు చేపట్టారు. హోటల్ శ్రీనివాసకు రూ.2,000, చింతల వారి భోజనంకు రూ.2,000, ఐతే బిర్యానీకి రూ.2,000 చొప్పున జరిమానాలు విధించారు. దీంతో మొత్తం రూ.6,000 జరిమానాలు వసూలు చేశారు. జాతర్ మండి హోటల్‌ను తనిఖీ చేయగా నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో లోపాలు గుర్తించిన మరో రెండు హోటళ్ల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న హోటల్ యాజమాన్యాలు నిర్ణీత గడువులోగా గుర్తించిన లోపాలను పూర్తిస్థాయిలో సరిదిద్దుకొని, పరిశుభ్రత, ప్రజారోగ్యం, ఆహార భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా లోపాలను సరిచేయని హోటల్ యాజమాన్యాలపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైతే ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. ఈ తనిఖీలలో శానిటరీ సూపర్‌వైజర్లు డి. సోమరాజు, సలీం అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కోట గోపయ్య, వార్డ్ సెక్రటరీ రాహుల్‌తో పాటు ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కక్ష, కుట్రపూరితంగానే ఆనాడు చంద్రబాబును అరెస్ట్ చేశారు.సి.యం నారా చంద్రబాబు ను అరెస్ట్ చేసిన రోజున 'బ్లాక్ డే'గా పాటిస్తాం.ఎమ్మెల్యే గద్దె, గద్దె అనురాధ




విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై స్కిల్ సెంటర్ల కుంభకోణం పేరుతో అవాస్తవామైన అంశాలపై కేసు నమోదు చేసి 53 రోజులు అన్యాయంగా ఆయన్ను జైలులో పెట్టారని, చివరకు నిజం గెలిచిందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దె దంపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి విజన్‌తో పనిచేస్తున్న నారా చంద్రబాబునాయుడిని జైలు పెట్టాలనే ఆలోచనతో మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించిందని తెలిపారు. చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసిన ఆ రోజును టీడీపీ 'బ్లాక్ డే'గా పాటిస్తోందన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తూర్పులోని లయోలా, ప్రభుత్వ పాలిటెక్నిక్, సిద్ధార్థ కళాశాలలో నిర్వహించిన స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లను తాను స్వయంగా పరిశీలించానని, అక్కడ ఉన్న సెంటర్లల్లో ట్రైనింగ్ పొందిన వారి జాబితాను సెంటర్ల నిర్వాహకులు తనకు అందచేశారన్నారు. ఆ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లల్లో శిక్షణ పొందిన వారు స్వచ్ఛందంగా బయటకు వచ్చి తాము లక్షల రూపాయల్లో జీతాలు తీసుకున్నామంటే, అందుకు కారణం ఆ స్కిల్ సెంటర్లేనని చెప్పారని వివరించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉన్నాడని, 46 వేల కోట్ల రూపాయాలను సీజ్ చేశారని, ఈడీ కేసులు కూడా జగన్‌పై నమోదు అయ్యాయని గుర్తుచేశారు. సెప్టెంబర్ 9న ప్రతి కార్యకర్త వారి ఇంటి ఆవరణలో 53 దీపాలు వెలిగించాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. 53 రోజుల పాటు జైలులో ఉన్న సి.యం చంద్రబాబు రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి 12 గంటల సమయం పట్టిందని, అది ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానం, ఆదరణ అని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజల తీర్పు ఇచ్చారంటే, జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనమని పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా పంటలకు నీరు అందిస్తున్నారని చెప్పారు. సి.యం చంద్రబాబు నాయుడు విజన్‌తోనే ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఉన్నత రాష్ట్రంగా చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని గద్దె చెప్పారు. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ సి.యం నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిన రోజును తెలుగుదేశం పార్టీ చీకటి రోజుగా పాటిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అన్యాయంగా, కక్షపూరితంగా లేనిపోని అరోపణలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ని అరెస్ట్ చేసి, 53 రోజులపాటు జైలులో ఉంచారన్నారు. 73 సంవత్సరాల వయస్సులో నారా చంద్రబాబు జైలులో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అయినా చివరకు 'నిజం గెలిచింద'న్నారు. చీకటి రోజున వెలుగులు నింపేందుకు 53 కొవ్వొత్తులను వెలిగించామన్నారు.

## సూరమ్మ సేవలు చిరస్మరణీయం.. ఆమె జ్ఞాపకార్థం ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే బస్ షెల్టర్ ఏర్పాటు ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని 64వ డివిజన్ కండ్రికలో దివంగత సూరవరపు నాగేశ్వరరావు, సూరవరపు అనసూర్యవతి (సూరమ్మ) గార్ల జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, సూరమ్మ తెలుగుదేశం పార్టీ కోసం, ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ఇంటింటికీ తిరిగి పార్టీ బలోపేతానికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ సూరమ్మ అందించిన సేవలు ఎంతో గొప్పవని ఉమా అన్నారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆమె పేరుతో ప్రజలకు ఉపయోగపడే శాశ్వత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆమె సేవలను స్మరించుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సూరమ్మ జ్ఞాపకార్థం భవిష్యత్తులో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి, ఆమె ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోసం, ప్రజల కోసం సూరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, సూరమ్మ జోహార్! అంటూ బొండా ఉమా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్, పలగాని భాగ్యలక్ష్మి, దాలిపర్తి ప్రసాద్, సుబ్బారావు, వడ్లాది శివరామకృష్ణ, గుండ్లపాక శ్రీకాంత్ తదితరులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని మాచవరం ఎస్.ఆర్.ఆర్.కళాశాలలో సుమారు రూ.2.32 కోట్లతో నిర్మించిన నూతన లైబ్రరీ భవనాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. చీ×=ఖీ పైలట్ ప్రాజెక్టు కింద నిర్మించిన నూతన లైబ్రరీ భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇది కీలకంగా నిలుస్తుందని, భవన నిర్మాణంలో ఫ్లోరింగ్, టైల్స్, ఫినిషింగ్, పెయింటింగ్, ఫ్యాన్లు తదితర పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడలేదని, అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మాణాన్ని పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ను అభినందించారు. నిధుల విడుదల, బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం వంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతో నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బొండా ఉమా స్పష్టం చేశారు. ఎస్.ఆర్.ఆర్. కళాశాలకు ఘనమైన చరిత్ర ఉందని, నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వంటి మహనీయులు ఇక్కడ విద్యనభ్యసించారని గుర్తు చేశారు, ఈ చారిత్రక కళాశాలను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో అర్హత కలిగిన, నైపుణ్యం ఉన్న అధ్యాపకులతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అధిక ఫీజుల కోసం ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో చేరి తల్లిదండ్రులపై అప్పుల భారం మోపుకోవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఉమా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, వల్లభనేని సతీష్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విలువైన స్థలానికి రక్షణ కల్పించి.. అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కాలువకు అవతల ఉన్న 6.67 ఎకరాల విలువైన స్థలాన్ని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఈ స్థలం ఇతరుల ఆక్రమణలకు గురికాకుండా బొండా ఉమా, పూర్వ విద్యార్థుల సంఘం, జిల్లా కలెక్టర్ చొరవతో సెక్షన్ 22-ాలో నోటిఫై చేయించిన విషయం, ప్రస్తుతం ఆ స్థలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, కళాశాలకు చెందిన విలువైన భూమిని భవిష్యత్ తరాలకు పరిరక్షించేలా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ వినతిపత్రం అందజేశారు. ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఎస్.ఆర్.ఆర్ కళాశాలకు చెందిన ఒక్క అంగుళం భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమా పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలకు తన సహకారం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం, ఇటీవల గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్న ఎస్.ఆర్.ఆర్ కళాశాల అధ్యాపకులు డా. కే.ఆర్.జి. శేషుకుమార్, ముప్పా పద్మనాభం ను బొండా ఉమా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, అలాంటి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన ఎస్.ఆర్.ఆర్ కళాశాల అధ్యాపకులు కళాశాలకు, విజయవాడకు గర్వకారణమని ఉమా అన్నారు. వారి సేవలను అభినందిస్తూ మరింత ఉత్సాహంతో విద్యార్థులకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి.డి. డా. యుగంధర్, డా. కొల్లేటి రమేష్, కార్యక్రమ వ్యాఖ్యాత డా. మల్లికార్జున్, కళాశాల టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు..! వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి..!

శ్రీ సత్యసాయి జిల్లాలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

రాప్తాడు నియోజకవర్గంలో బోర్లు ఎండిపోవడం, సాగునీరు లేక పంటలు ఎండిపోవడం, చెట్లు కొట్టే పరిస్థితి రావడంపై ఆందోళన



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 09 నేటి శుభోదయ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి , శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈరోజు కార్యకర్తలను ఎన్నికల పోరాటానికి సిద్ధం చేయడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ ఎన్నికలు, అనంతరం పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వైఎస్సార్‌సీపీ విధానాలను, ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాన్ని బలంగా వివరించాలని పిలుపునిచ్చారు. జగన్ అన్న ముఖ్యమంత్రి కావడానికి కాబోయే ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు రథసారథులుగా నిలుస్తారు. ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో ముందుండి నడిపించే గొప్ప అవకాశం మీకు వచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని, పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కరువు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో వేలాది బోర్లు ఎండిపోతున్నాయని, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజల కోసం పోరాడితే కేసులు పెట్టారు. మా ముగ్గురు బ్రదర్స్‌పై 18 కేసులు పెట్టినా మేము వెనక్కి తగ్గలేదు. కేసులు పెట్టినంత మాత్రాన ప్రజల్లో తిరగడం ఆపలేదు.. మా గొంతు వినిపించడం ఆపలేదు. ప్రజల తరపున ప్రశ్నించడం మా హక్కు" అని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వైఎస్సార్‌సీపీకి అత్యంత కీలకమైనవని, జగన్ అన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు కాబోయే ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు రథసారథులుగా నిలిచి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎన్ని కేసులు పెట్టినా.. ప్రజల కోసం మా పోరాటం ఆగదు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.



## నిజం గెలిచింది టీడీపీ నాయకులు కొవ్వొత్తులతో సంఘీభావం.. మండల అధ్యక్షులు గోళ్ల చంటిబాబు



దేవీపట్నం: సెప్టెంబర్ 9 నేటి శుభోదయం ప్రతినిధి ముచ్చు చిన్ని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడి, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి 53 రోజులు జైలు లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ దేవీపట్నం పంచాయతీ ఇందుకూరు 1ఆర్ అండ్ ఆర్ కాలనీలో 'నిజం గెలిచింది' పేరిట సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ. ఆనాడు అధికార బలంతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కాలని చూసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో స్వస్తి పలికారాని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబు నాయుడిని 53 రోజులు అక్రమంగా జైలులో ఉంచారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతి నెల రెండో బుధవారం నిర్వహించే యూనిట్ సమావేశని నిర్వహిచారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మాజీ సర్పంచ్ కుంజం రాజమణి,మాజీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, జొన్నల శ్రీనివాస్, తాతాజీ, మిర్తివాడ వీరబాబు వీరబాబు(డబ్బు), పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైలవరంలో లక్ష్మీ నరసింహా కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వెంకట కృష్ణప్రసాదు



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో శ్రీ లక్ష్మీ నరసింహా కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన మైలవరం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడం సుకృతమన్నారు. స్వామివారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. దేవాదాయ శాఖను నిర్వహించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. సుదీర్ఘ రాజకీయ, పరిపాలనా అనుభవం కలిగిన చంద్రబాబు వంటి నాయకుడి వద్ద పనిచేయడం మహద్భాగ్యమన్నారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తనకు ఈ బాధ్యత అప్పగించారని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికతను మరింత పెంపొందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కామన్ వెల్త్ ఫండ్ కీలకమైనదని తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయాల పునర్నిర్మాణానికి వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో సుమారు 700 ఆలయాల పునర్నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి టెండర్లు పిలిచామని వెల్లడించారు. దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాల కోసం గతంలో ఇస్తున్న రూ.2 వేల మొత్తాన్ని చంద్రబాబు ప్రభుత్వం రూ.10 వేలకు పెంచిందన్నారు. ఏజెన్సీ, గిరిజన, అటవీ ప్రాంతాల్లో కూడా ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని మంత్రి ఆనం అన్నారు. మూడు సంవత్సరాల క్రితం నంద్యాల పర్యటనలో చంద్రబాబు ను దౌర్జన్యంగా నిర్బంధించి అరెస్టు చేశారని, అనంతరం 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారని ఆరోపించారు. చంద్రబాబే శంకుస్థాపన చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయనను ఉంచి అప్పటి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందని విమర్శించారు. బ్రిటీష్ వారు కూడా ఇంత నీచంగా, క్రూరంగా ప్రవర్తించలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆ క్రూరత్వాన్ని ఎదురించి నిజాయితీగా నిలబడి, ప్రజల మద్దతుతో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని తెలిపారు. చంద్రబాబు నిర్దోషి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబుకు సంఘీభావంగా 'నిజం గెలిచింది' కార్యక్రమంలో భాగంగా 53 దీపాలను ప్రతి ఇల్లు, కార్యాలయంలో వెలిగించి కూటమి నేతలు నిలబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు.

## మైలవరం నియోజకవర్గంలో రహదారుల పునర్నిర్మాణానికి రూ.100 కోట్ల ప్రతిపాదనలు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-మైలవరం నియోజకవర్గంలో రహదారులు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.100 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రతిపాదనలు అందించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు.మైలవరంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ చిలుకూరు వారి గూడెం సమీపంలో బ్రిడ్జి, ఓబులాపురం వద్ద మరో బ్రిడ్జి, రుద్రవరం--కుదప మధ్యలోని బ్రిడ్జితో పాటు రెడ్డిగూడెం మెయిన్ రోడ్డు నుంచి విస్సన్నపేట వరకు ఉన్న రహదారిని విస్తరించి కొత్త రహదారిగా నిర్మించేందుకు ప్రతిపాదనలు ఇచ్చినట్లు చెప్పారు.ఈ ప్రతిపాదనలకు సంబంధించి అతి త్వరలో రూ.100 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. పాలనాపరమైన అనుమతులు వచ్చిన వెంటనే పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేస్తానన్నారు. ఈ పనులు పూర్తయితే మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల పునర్నిర్మాణం 100 శాతం పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో చిన్నచిన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందన్నారు. లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ప్రతి శాసనసభ్యుడికి రూ.కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ఎస్సీ, బీసీ కాలనీల్లో పైప్‌లైన్ సమస్యలు, ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్ల సమస్యలు తదితర స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.మైలవరం పట్టణంలో ఎల్‌బీఆర్‌సీఈ నుంచి బైపాస్ రోడ్డు కలిసే వరకు ఉన్న ప్రధాన రహదారి అభివృద్ధి పనులను ఇప్పటికే పూర్తి చేశామని గుర్తుచేశారు. పట్టణంలో దాదాపు 85 శాతం అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చినట్లు తెలిపారు. రెండు సంవత్సరాల్లో మైలవరం పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.5 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు.దేవుడి చెరువు ప్రాంతంలో పదుల సంఖ్యలో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, మిగిలిన ప్రాంతాల్లోనూ రోడ్డు పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీలో గతంలో రూ.50 లక్షలతో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అదనంగా రూ.20 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ఆ పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. యాదవుల ప్రాంతంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు వెల్లడించారు. ఆరు నెలల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కోరిన కొత్త కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలకు రూ.9.5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. వీటికి పాలనాపరమైన అనుమతులు త్వరలో రానున్నాయని, అనంతరం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభిస్తామని చెప్పారు.మైలవరం నియోజకవర్గ అభివృద్ధిలో రహదారులు, బ్రిడ్జిలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత తెలిపారు.

## ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి



అనంత పురం సెప్టెంబర్ 9 09 నేటి శుభోదయ: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి బుధవారం అనంతపురం జిల్లా, పామిడి మండలం, పాల్యం తండాలో గిరిజన ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గిరిజన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, కె మల్లేశ్వరరావు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా పాల్యం తాండ గిరిజన ప్రజలు ఎస్టి కమిషన్ చైర్మన్ కు పలులి సమస్యలు వివరిస్తూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పక పరిష్కరిస్తామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి తండా ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఎస్టీ నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులు, నాటు సారా శిభిరాలపై కోరుకొండ ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు, కేసులు నమోదు..!!



కోరుకొండ, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పు గోదావరి జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారి అధికారి శ్రీమతి శ్రీలత ఆదేశాల మేరకు కోరుకొండ స్టేషన్ సిబంది, దేవరపల్లి స్టేషన్ సిబంది, ఇ.ఎస్.టి.ఎఫ్. రాజమహేంద్రవరం టీం లు కలిసి కోరుకొండ స్టేషన్ పరిది లోని కోరుకొండ మండలం కోరుకొండ, మరియు నిడిగట్ల గ్రామాలలో నాటు సారాయి స్టావరాలు పై దాడులు నిర్వహించినట్లు కోరుకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీనివాస బాలాజీ తెలియజేసారు. అదేవిధంగా నాటు సారాయి అమ్మే ఇళ్ళ పై సోదాలు జరిపారు. కోరుకొండ గ్రామం లో 15 లీటర్ల నాటు సారాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకుని కేత ధనలక్ష్మి భర్త సూరిబాబు, నక్క గంగాదరం తండ్రి వెంకటేసులు అను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సి.ఐ. తెలిపారు.. అలాగే కనుపూరు గ్రామానికి చెందిన అనధికార మద్యం (బెల్ట్ షాపు) అమ్ముతున్న ములపర్తి శ్రీను తండ్రి చిన్నారావు అను వ్యక్తిని అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి 180 ఎం.ఎల్. పరిమాణం గల 106 మద్యం సీసాలను స్వదీనపరుచుకున్నట్లు కోరుకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె. శ్రీనివాస బాలాజీ వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

: సీఐ శ్రీనివాసులు



యాడికి సెప్టెంబర్ 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని యాడికి పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ గోపాల్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 14వ తేదీన భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం 16వ తేదీన నిమజ్జన కార్యక్రమాలను సజావుగా పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.మండపాల ఏర్పాటు విషయంలో కమిటీ సభ్యులు అత్యంత జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా అర్హులైన వైరింగ్ సిబ్బందితో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే సౌండ్ సిస్టమ్ వినియోగంలో పరిమితులు దాటకుండా, చుట్టుపక్కల ప్రజలకు భంగం కలగకుండా చూసుకోవాలన్నారు.నిమజ్జనానికి సంబంధించిన సమయం, మార్గం, రూట్ మ్యాప్ మరియు స్థల వివరాలను పోలీసు శాఖ తరఫున త్వరలోనే ప్రత్యేకంగా ప్రకటిస్తామని తెలిపారు.గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అందరూ కలిసికట్టుగా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని కోరారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యాడికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు మరియు స్థానిక పోలీసులు పాల్గొన్నారు...

## ఇంద్రకీలాద్రి కి విచ్చేసిన శ్రీమతి డి. లక్ష్మి పార్ధసారధి



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి డి. లక్ష్మి పార్ధసారధి బుధవారం సాయంత్రం ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయానికి విచ్చేసారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ఇంద్రకీలాద్రి పై పచ్చదనం పెంపు, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు లక్ష్మి పార్ధసారధి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈవో వికె శీనా నాయక్, ఈఈ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీమతి డి. లక్ష్మి పార్ధసారధి శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## అక్రమ కేసులపై ధర్మమే జయించింది యాడికిలో టి.డి.పి. 'నిజం గెలిచింది' ఉత్సవం



యాడికి సెప్టెంబర్ 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయం తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 9న గత వైకాపా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై పగ, కక్షపూరిత ఆలోచనలతో అక్రమ కేసులు బనాయించి నిర్బంధించారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాటి అప్రజాస్వామిక అరెస్టును నిరసిస్తూ చంద్రబాబుకు మద్దతుగా దాదాపు 53 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి అంతా ఒక్కటై 'నిజం గెలవాలి' అంటూ బృహత్తర ఉద్యమాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. న్యాయం, ధర్మం వైపే తీర్పులు వస్తాయని నమ్మి పోరాడిన తెలుగు ప్రజల ఆకాంక్ష నెరవేరిందని, చివరకు న్యాయస్థానాలలో అక్రమ కేసులకు గట్టి ఎదురుదెబ్బ తగిలి చంద్రబాబు నిర్బంధం నుండి స్వేచ్ఛగా విడుదలయ్యారని తెలిపారు. గత ప్రభుత్వ చీకటి రోజులను, ప్రజాస్వామ్య విజయాన్ని స్మరించుకుంటూ ఈరోజు ప్రజలందరూ సంతోషంగా 'నిజం గెలిచింది' వేడుకను జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మాయ కుంట్ల నారాయణస్వామి, స్థానిక నాయకులు తాంద్ర విక్రమ్, రూపునేని రాజశేఖర్, మధు రాజు, నరసింహ చౌదరి, కూన వెంకటస్వామి, వంకం రాజు, సింహాల ఆంజనేయులుతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## నేడు న్యాయం ధర్మం గెలిచిన రోజు... టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్‌లి ..



అమరావతి సెప్టెంబర్ 9 : మూడేళ్ల క్రితం ఇదే సెప్టెంబర్ 9న తేదీన అక్రమంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గొడ్డలి పార్టీ ప్రభుత్వం అన్యాయంగా అక్రమంగా అరెస్ట్ చేయించిందని. ప్రతి తెలుగువాడి గుండె బరువెక్కిన రోజు ఇది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అధికారాన్ని చెలాయించే వ్యక్తి కాదని, చంద్రన్న మహాశక్తి. అని 5 దశాబ్దాలుగా వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి తెలుగుజాతి కోసం పని చేస్తున్నారని ఆయన కొనియాడారు మూడేళ్ల క్రితం గొడ్డలి పార్టీ ప్రభుత్వం అర్ధరాత్రి చంద్రబాబును అరెస్ట్ చేయించిందని నాటి ప్రభుత్వం లోపాలపై పోరాడుతున్న సమయంలో జగన్ అనే దుర్మార్గుడు అరెస్టు చేయించాడని ఆయన మండిపడ్డారు 40 ఏళ్లుగా చంద్రబాబును దగ్గరుంచి చూస్తున్నాని ఆయన ఎంతో ప్రఖ్యాతి గాంచిన వ్యక్తి అని అందరూ మెచ్చేలా పాలన చేసిన చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారని జగన్ పై ఆయన విరుచుకుపడ్డారు ఆనాడు మన రాష్ట్రము తో పాటు అనేక విదేశాలలో అనేక రాష్ట్రాల్లో చంద్రబాబు కోసం తెలుగుజాతి అంతా కదిలొచ్చిందని ఆయన గుర్తు చేశారు . మూడు వేల కోట్లు, రూ.30 కోట్లు అవినీతి చేశారని అన్నారు... కనీసం 30 పైసలైనా అవినీతి జరిగినట్లు జగన్ నిరూపించాలని ఆయన ఛాలెంజ్ చేశారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తుందని, న్యాయం, ధర్మానికి కట్టుబడిన వ్యక్తి చంద్రబాబు అని,చంద్రబాబుపై పెట్టిన కేసులన్నీ తప్పుడివేనని న్యాయస్థానాలు కూడా చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చాయని ఆయన తెలిపారు . జగన్ లాంటి దుర్మార్గుణ్ని, గొడ్డలిపార్టీ లాంటి దుర్మార్గపు పార్టీ రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేశారని ఆయన గుర్తు చేశారు నేడు న్యాయం, ధర్మం గెలిచిన రోజు అని పాతర్లరమేష్ అన్నారు

## వికాస ఆధ్వర్యంలో --సెప్టెంబర్ 11న జాబ్ మేళా..!!

- అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి..

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);'వికాస' ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11శుక్రవారం ఉదయం 9.30 గంటలకు యాక్సిస్ బ్యాంకు, నిట్ ఐ.సి.ఐ.సి. బ్యాంక్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టు కు మరియు టాటా ఎలక్ట్రానిక్స్,ఫోక్సకన్, టీవీఎస్ సుందరం ఫాస్టనర్స్,ప్రీమియర్ ఎనర్జీ, నేషనల్ మార్ట్ కంపెనీలో ఆపరేటర్, టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూస్ నిర్వహింపబడునని తెలిపారు. కలెక్టరేట్ పరిసరాల్లోని 'వికాస కార్యాలయం' (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా)లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన లో తెలియ చేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ,, డిప్లొమా, బీటెక్, ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు . ఎంపికైన వారికి నెలకు10,000 రూ.25,000/- వరకు వేతనం, అదనంగా ఇన్సెంటివ్ కూడా పొందగలరని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జిరోస్ తో 'బొమ్మూరు కలెక్టర్ ఆఫీస్ లో ఉన్న వికాస కార్యాలయ లో' (హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ) హాజరు కావాల్సిందిగా వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చరావు ఒక ప్రకటన తెలిపారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం, సెప్టెంబర్ 09, నేటి శుభోదయ :: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం ఖమ్మం కలెక్టర్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర ముత్యం, కోశాధికారిగా చాపలమడుగు కోటేశ్వరరావు లు ఓటింగ్ ద్వారా గెలుపొందారు. ఈ ఎన్నికలో ఖమ్మం జిల్లాలోని 22 మంది తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొని ఓటు వేయడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మునగాల వెంకటరత్నం, గౌరవ సలహాదారులుగా పమ్మి రవి, మిమిక్రీ సుధాకర్, కాల్వకట్ట జాన్, మేడ ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా పరకాల అజయ్, కొమ్ము రమేష్, మిమిక్రీ భద్ర, సహాయ కార్యదర్శిగా వెంకట్ నకిరేకంటి, మాచర్ల కృష్ణ, పిడియాల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా గోవింద గురవయ్య, మహిళా ప్రతినిధులుగా ఎంగల కుమారి, బీరెల్లి రమణ, కొండ్రు జ్యోతి, ముత్తమాల సునీత, కార్యవర్గ సభ్యులుగా బానోత్ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## విఘ్నేశ్వరునికి కేజీ 19గ్రాముల వెండి బిల్వపత్రమాలను అందించిన రంగరాజవాణిపద్మజ దంపతులు



గుడివాడ, సెప్టెంబర్ 9 నేటి శుభోదయ : గుడుల వాడగా ప్రసిద్ధి చెందిన గుడివాడ పట్టణం నందు మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి అలంకరణ నిమిత్తం హైదరాబాద్ వాస్తవ్యులు సోమిశెట్టి రంగరాజన్- శ్రీ వాణి పద్మజా దంపతులు సుమారు ఒక కేజీ పంతొమ్మిది గ్రాములు బరువు గల వెండి బిల్వపత్రమాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ వాసు మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ సాయన రాజేష్ మరియు ధర్మకర్తల మండలి వారి సమక్షంలో బహుకరించియున్నారుసదరు వెండి బిల్వపత్రం మాలకు ఆలయ అర్చక స్వామి అభిషేక కార్యక్రమం నిర్వహించి శ్రీ స్వామివారికి అలంకరించియున్నారుఈ సందర్భంగా వెండి బిల్వపత్రమాల బహుకరణ దాతలకు ప్రత్యేక పూజా కార్యక్రమంలోను నిర్వహించి శ్రీ స్వామివారి శేష వస్త్రములును తీర్ధప్రసాదములను అందజేయుట జరిగి ఉన్నది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మండలి సభ్యులు లోయ వాసు పంచిమర్తి శ్రీనివాసరావు ముళ్ళపూడి రమణమూర్తి విక్కుర్తి పోతురాజు వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి,సాసుపల్లి శారద గొంతు పల్లి కనకదుర్గ మరియు భక్తులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీ.పీ ఎస్. వి. రాజ శేఖరబాబు



విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖరబాబు బుధవారం సాయంత్రం దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు గురించి ఇంద్రకీలాద్రి అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్, ఘాట్ రోడ్, బ్యాటరీ వెహికల్స్ పార్కింగ్, క్యూ లైన్లు ను పరిశీలించి, ప్రధాన ఆలయం చుట్టు ప్రక్కల ఏర్పాట్లు, దర్శనం అనంతరం భక్తులు బయటకు వెళ్లే మార్గం పరిశీలన చేశారు. మహా మండపం దిగువ ప్రాంతం, దేవస్థానం సిబ్బంది, సర్వీస్ పర్సన్స్ ఎంట్రీ మార్గాలు గురించి దేవస్థానం ఇంజినీరింగ్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. భక్తులకు తగు మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ దుర్గా రావు, వన్ టౌన్ సిఐ గుణ రాము, ఈఈ రమాదేవి, ట్రస్ట్ బోర్డు మెంబర్స్ ఎ. శ్రీనివాసరావు, పి. రాఘవ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నిరసన తెలిపిన చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న



అనంత పురం సెప్టెంబర్ 09 నేటి శుభోదయ: ఇదే రోజున గొడ్డలి పార్టీ అక్రమ కేసులో చంద్రబాబు ని అరెస్టు చేసి 53 రోజులు జైల్లో నిర్బంధించింది. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం చంద్రబాబు కి మద్దతుగా నిలిచింది మూడేళ్ల క్రితం ఆ చీకటి రోజును గుర్తు చేసుకుంటూ మా నివాసం నందు కొవ్వొత్తులను వెలిగించిన ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి ఆధారాలు లేకున్నా చంద్రబాబును 53 రోజులపాటు జైల్లో ఉంచడంలో జగన్మోహన్ రెడ్డి పాత్ర ఉందని ఆమె స్పష్టం చేశారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.

## తెలంగాణ భాషా నుడికారం కా ళోజీ



ఖమ్మం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: తెలంగాణ భాషా నుడికారం కాళోజీ బడిపలుకులభాషకంటే పలుకుబడులభాషకు పట్టంకట్టిన కవిగా కాళోజీ నిలిచారని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విభాగాధిపతి డా.పి.రవికుమార్ అన్నారు.బుధవారం కాళోజీ 112వజయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఆయన కవిత్వం ధ్రుక్పథం నా గొడవ కవితా విశిష్టతను విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.జె.అనురాధ,ఆర్ కోటమ్మ,డా.ఐ.కిరణ్ కుమార్,డా.కె.కార్తీక్,డా.ఎం.వి.రమణ ,వై.శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ భాషా నుడికారం కా ళోజీ

దిశ ఖమ్మం కల్చరల్: తెలంగాణ భాషా నుడికారం కాళోజీ బడిపలుకులభాషకంటే పలుకుబడులభాషకు పట్టంకట్టిన కవిగా కాళోజీ నిలిచారని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విభాగాధిపతి డా.పి.రవికుమార్ అన్నారు.బుధవారం కాళోజీ 112వజయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఆయన కవిత్వం ధ్రుక్పథం నా గొడవ కవితా విశిష్టతను విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.జె.అనురాధ,ఆర్ కోటమ్మ,డా.ఐ.కిరణ్ కుమార్,డా.కె.కార్తీక్,డా.ఎం.వి.రమణ ,వై.శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు పై జరిగిన కక్షపూరిత చర్యలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు -ఎంపీ చిన్ని




విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-విజయవాడ లోని ఎంపీ కార్యాలయంలో సెప్టెంబర్ 9వ తేదీ న వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ప్రజా నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో నిర్బంధించిన చీకటి రోజును గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచిందని చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ చంద్రబాబు పై నాడు జరిగిన అన్యాయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు.సీఎం చంద్రబాబు ను అరెస్ట్ చేసిన సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం ఆయనకు మద్దతుగా నిలిచిందని ఎంపీ పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ప్రజా నేతను అక్రమంగా అరెస్ట్ చేసి, 53 రోజులు జైలులో నిర్బంధించిన నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో ఎన్నికైన నాయకుడి పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై పోరాడే నేతను నిర్బంధించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నాడు చంద్రబాబు కు జరిగిన అన్యాయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఏకతాటిపై నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో ఆయనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నాడు ప్రజా నేతపై జరిగిన కక్షపూరిత చర్యలకు ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ప్రజల తీర్పు ద్వారా నిజం గెలిచిందని, అన్యాయానికి ప్రజలు ఇచ్చిన సమాధానం చరిత్రలో నిలిచిపోయిందని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వం నాడు ప్రజా నేత పట్ల నిరంకుశంగా వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారని, ఆ అన్యాయాన్ని ప్రజలు తమ తీర్పుతో తిరస్కరించారని ఎంపీ చిన్ని అన్నారు. ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ముందుంటుందని స్పష్టం చేశారు.చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక ప్రగతి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.నాడు చంద్రబాబుకి జరిగిన అన్యాయాన్ని గుర్తు చేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగించడం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై విశ్వాసానికి, నిజం గెలిచిన విజయానికి ప్రతీక అని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు నిజం గెలిచింది, ప్రజాస్వామ్యం గెలిచింది, తెలుగుజాతి ఆత్మగౌరవం గెలిచింది అని ఎంపీ శివనాథ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, సుఖవాసి శ్రీనివాస్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, చెన్నుపాటి ఉషారాణి, కరీముల్లా, దయాల శిరీష గాంధీ, పాల మాధవ, కుంచన దుర్గారావు, ఎర్నేని వేదవ్యాస్, సొంగ సంజయ్ వర్మ, మాదిగాని గురునాథం కిలారు శ్రావణ్, దోమకొండ రవికుమార్ అబిద్ కోటా శివలక్ష్మి, పామర్తి కిషోర్ బాబు కోనేరు కిషోర్, చరణ్ సాయి యాదవ్, పొట్లూరి దర్శిత్, వడ్లమూడి వంశీ, ఐటీడీపీ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## టిడిపి పార్టీ ఎన్ ఆర్ ఐ ను గురు రాజా ను కలిసిన ఎంపీ అంబికా



అనంత పురం సెప్టెంబరు 09 నేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీ ఎన్ ఆర్ ఐ విభాగం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి. గురురాజా ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులను తెలుగుదేశం పార్టీతో మరింత అనుసంధానం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో గురురాజా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

## కే యం డి సి లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



ఖమ్మం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: బుధవారం ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజి నారాయణరావు సెమినార్ హాల్ నందు తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి బి.అనూష ముఖ్య అతిథిగా హాజరై కాళోజి భాషా, సాహిత్య సేవలను కొనియాడారు.ఏకేఎస్ ఐఏఎస్ అకాడమీ సీఈఓ శశాంక్, ప్రొఫెసర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ కాళోజి రచనలు తెలంగాణ ప్రజల జీవన విధానానికి, సామాజిక చైతన్యానికి ప్రతిబింబమని పేర్కొన్నారు.కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్. ఆంజనేయులు కాళోజి సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు మండలంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విస్తృత పర్యటన

**-చిత్రం గ్రామంలో రూ.34.50 లక్షల బీటీ రోడ్డు, రూ.7.60 లక్షల మైక్రో ఫిల్టర్ ప్రారంభం.**

**-గుడ్లవల్లేరులో రూ.12.50 లక్షల మైక్రో ఫిల్టర్, రూ.49.50 లక్షల గుడ్లవల్లేరు- సింగలూరు-చంద్రాల బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**

**-గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీటికే ప్రాధాన్యత**



గుడ్లవల్లేరు, సెప్టెంబర్ 9 నేటి శుభోదయ: గుడ్లవల్లేరు మండలంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, అవసరమైన చోట అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా గుడ్లవల్లేరు గ్రామంలోని సీనియర్ టీడీపీ నాయకులు జంగం మోహనరావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే రాము.. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మోహనరావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మోహనరావుకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.అనంతరం వడ్లమన్నాడు గ్రామంలో వడ్లమన్నాడు డ్రైన్ నుంచి రెడ్డిపాలెం చిన్న పంట కాలువకు ఏర్పాటు చేసిన నాలుగు మోటర్ల లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. పంట కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ భరత్.. ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందే విస్తీర్ణాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఎత్తిపోతల పనుల ద్వారా రైతులకు నీటి సరఫరా సక్రమంగా అందేలా డీసీలు, నీటి సంఘాలు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు. కోటి రూపాయల నిధులతో చిత్రం, గుడ్లవల్లేరు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం చిత్రం గ్రామంలో రూ.34.50 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న బీటీ రోడ్డును, రూ.7.60 లక్షలతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్‌ను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం గుడ్లవల్లేరులో రూ.12.50 లక్షలతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్‌ను, రూ.49.50 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న గుడ్లవల్లేరు--సింగలూరు--చంద్రాల బీటీ రోడ్డును కూటమి నాయకులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.

### ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కష్టపడుతున్న సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గుడివాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు.ఎమ్మెల్యే రాము పర్యటనలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ, సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవి,గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, ఎండిఓ ఇమ్రాన్, తాసిల్దార్ లోకరాజు,శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ ఛైర్మన్ ఈడే మోహన్, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, వల్లభనేని వెంకట్రావు, యుగంధర్, అట్లూరి ప్రసాద్, కొప్పినేని శేషవేణి, వెనిగళ్ళ నాగేశ్వరరావు, చాపారాల బాలాజీ,పేన్నేరు రమేష్ బాబు, ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, కూటమి నాయకులు బెల్లంకొండ ఏడుకొండలు, గోవాడ శివ, దివ్య చౌదరి, కళ్యాణపు నవాబు, అట్లూరి స్వరూప్, వడ్లమన్నాడు గ్రామ నాయకులు పామర్తి సత్తిబాబు, సూరిబాబు, కాగిత సారథి,గరికిపాటి రాంబాబు, తోట ప్రసన్నాంజనేయులు, మండా సుబ్బారావు, కొనకం చింతయ్య, గద్దం నిరంజన్ రావు, గరికపాటి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, బాలాజీ, అడపా బాబి, మల్లీ, బెల్లంకొండ ఏడుకొండలు,చిత్రం గ్రామ నాయకులు పాల్గొన్నారు.




# కాసులిస్తే కాదేది అనర్థం- నిబంధనలన్నీ బేఖాతర్

**- పైసా మే ప్రమాణ్ పత్ర్**

**- అవినీతికి అడ్డాగా రెవిన్యూ కార్యాలయం**

**-అక్రమాలలో షాడో కి వాటాలు**

**- విచారణ లేకుండానే రేషన్ కార్డులు జారీ**

**- అంగట్లో సరుకులా ఈడబ్ల్యూఎస్**

**- విచారణ చేపట్టాలంటున్న మండల ప్రజలు**

ఖమ్మం, తల్లాడ, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: కాసులు ఇస్తే కాదు ఏది అనర్థం అంటున్నారు కొంతమంది మండల రెవెన్యూ అధికారులు. తల్లాడ మండల రెవెన్యూ కార్యాలయంలో కొంతమంది అధికారులు అవినీతి భాగవతానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది.అక్రమ సంపాదనకు అలవాటు పడిన అధికారులు అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు.కంచె చేను మేసిన విధంగా కొంతమంది కిందిస్థాయి ఉద్యోగులు అర్హత లేని వారికి సర్టిఫికెట్లు మంజూరు చేపిస్తూ అందిన కాడికి దండుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజుల్లుతున్నారు.అడిగినంత ఇస్తే అడిగేవారు లేరన్నట్టు..ఇంటి దొంగలే అక్రమార్కులకు అండగా నిలుస్తుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రభుత్వ పథకాలు పక్కదారి పడుతున్నాయి.ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టె పథకాలకు మేజర్ గా రేషన్ కార్డును ప్రామాణికం చేసుకుంటుంది.ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయం;పట్టణ,నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం, నీటి వసతి ఉన్న భూమి మూడున్నర ఎకరాలు లోపు, మెట్ట భూమి అయితే ఏడున్నర ఎకరాల లోపు ఉన్న కుటుంబాల వారు మాత్రమే తెల్ల రేషన్ కార్డుకు అర్హులు అనే ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఎన్నో సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుని ఆధారం చేయడంతో, రేషన్ కార్డులు పొందటానికి అడ్డదారులు ఎంచుకుంటున్నారు కొందరు.దీంతో సర్టిఫికెట్ కి ఒక రేటు నిర్ణయించి సొమ్ము చేసుకుంటున్నారు బ్రోకర్లు,కొంతమంది అధికారులు.రేషన్ కార్డు మంజూరులో కుటుంబ ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు.ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక--రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం.కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా,ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేకపోవడంతో ఇదే అదునుగా కొందరు అర్హత లేకపోయినా దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తుదారుని వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజా నిజాలు నిర్ధారణ చేసుకొని కార్డులను జారీ చేయాల్సి ఉన్న రెవిన్యూ అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు అనేది వినికిడి.దీనికితోడు నాయకుల పైరవీలతో పాటు మామూళ్ల మత్తులో కొందరు రెవెన్యూ అధికారులు కొన్ని కుటుంబాలకి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తుండటంతో మండలంలో కుటుంబాల సంఖ్య కంటే రేషన్ కార్డుల సంఖ్య పెరిగేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తల్లాడ మండలంలో మొత్తం కుటుంబాలు 15,199 ఉండగా ప్రస్తుతం మండలంలో అంత్యోదయ కార్డులతో కలిపి మొత్తం 18,789 కార్డులు ఉన్నాయి అనేది సమాచారం. విదేశాల్లో ఉద్యోగం చేసే వారికి సైతం రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత తల్లాడ రెవిన్యూ అధికారులదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### - అంగట్లో సరుకులా ఈడబ్ల్యూఎస్

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతి సాధించడానికి రూపొందించిందే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు. మంచి లక్ష్యం కొరకు ప్రభుత్వం రూపొందించిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలు కొంతమంది అవినీతి రెవెన్యూ అధికారుల వల్ల, అగ్రవర్ణ పేదలకు కాకుండా ధనికులకు లాభాలను చేకూరుస్తుందని అభిప్రాయపడుతున్నారు. సంవత్సరానికి 8 లక్షల ఆదాయం మించినవారు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కు అనర్హులు. విదేశాలలో ఉద్యోగాలు చేసే వారికి, పెద్ద మొత్తంలో వ్యవసాయ భూములు కలిగిన అగ్రకుల ధనికులకు కూడా మండలంలో ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు రెవిన్యూ అధికారులు మంజూరు చేశారని పలువురు అగ్రకుల పేదలు ఆరోపిస్తున్నారు.కొంతమంది రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకపోవడం వలన తమకు అన్యాయం జరుగుతుందని వారంటున్నారు. మండలంలో 1745 మందికి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు మంజూరు అయ్యాయని, కొంతమంది అగ్రకుల ధనికులు వీటిని ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగాలను సైతం కొల్లగొట్టారని వారు ఆరోపిస్తున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దళిత మాజీ సర్పంచ్ కు 3 ఏళ్లుగా బిల్లు పెండింగ్

**- కలెక్టర్ కు వినతి**

**- నేను దళితుడిని కాబట్టే బిల్లు ఇవ్వరా - 64 ఏళ్ల మాజీ సర్పంచ్ ప్రశ్న**

**- ఎస్డిఎఫ్ బిల్లు ఎగ్గొట్టిన అధికారులు : దళిత మాజీ సర్పంచ్ ఆవేదన**



ఖమ్మం, ముదిగొండ, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: “నేను కాంట్రాక్టర్ ను కాదు, 64 ఏళ్ల దళిత మాజీ సర్పంచ్ ని. వయసు రీత్యా యాక్టివ్ గా పనిచేయలేను. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నాను. నాకు న్యాయం చేయండి” అంటూ మాధాపురం గ్రామానికి చెందిన దళిత మాజీ సర్పంచ్ పడిశాల భద్రయ్య ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ కి హృదయ విదారక వినతిపత్రం అందజేశారు.

### -అసలు ఏం జరిగింది



2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా మాధాపురం గ్రామంలో “అన్నెం సత్యనారాయణ రెడ్డి ఇంటి నుండి ఎం లక్ష్మీ ఇంటి వరకు రూ. 5,00,000/- లతో సిసి రోడ్డు” మంజూరైంది.గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు మాజీ సర్పంచ్ పడిశాల భద్రయ్య సొంత డబ్బులు పెట్టి ఆ రోడ్డును నాటి మండల పంచాయతీరాజ్ ఏఈ రాంబాబు పర్యవేక్షణలో పూర్తి చేశారు. దీనికి ఎం బి నెంబర్ 877/సి /2022-2023 కూడా రాయించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా తనిఖీ చేశారు. కానీ పని పూర్తయి 3 సంవత్సరాలు గడుస్తున్నా బిల్లు మాత్రం ఇప్పటివరకు మంజూరు కాలేదు.

### - దళితుడిని అని హేళన, తప్పుడు నివేదిక

బిల్లు కోసం అధికారుల చుట్టూ తిరుగుతుంటే ఏఈ రాంబాబు, డిఈ, ఈఈ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, దళితుడిని అని హేళనగా మాట్లాడుతున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. పైగా ఇటీవల ప్రభుత్వానికి పంపిన నివేదికలో “ఈ రోడ్డు పని పూర్తి కాలేదు” అని తప్పుడు సమాచారం ఇచ్చారని వినతిపత్రంలో పేర్కొన్నారు.దీంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి, మానసిక వేదనకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

### - బాధితుడి ప్రశ్న, ప్రభుత్వానికి సూటి ప్రశ్న

“ఈ రాష్ట్రంలో దళితుల పట్ల ప్రేమ, గౌరవం అని పెద్ద మాటలు చెబుతున్నారు. పెద్ద పదవులు, డబ్బు ఉన్నవారికే న్యాయం దక్కుతుందా? ప్రతి దళితునికి ఒకే న్యాయం దక్కుతుందా? మనిషిని బట్టి అధికారులు పనిచేస్తారా? మా బోటి చిన్న వాళ్ళకు న్యాయం దొరకదా?” అంటూ కలెక్టర్ ని ప్రశ్నించారు.

### - కలెక్టర్ కి చేసిన విజ్ఞప్తులు

ఎం బి నెంబర్ 877/సి /2022-2023 కు సంబంధించిన రూ. 5 లక్షల బిల్లును వెంటనే మంజూరు చేసి చెల్లించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ, డిఈ, ఈఈ లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.తన వయసు (64), ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఇతరులతో పోటీ లేకుండా రూ. 6,00,000/- ల ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేసి ఆదుకోవాలి.

## బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపరాదు.90 ఆసుపత్రులు, క్లినిక్‌లకు నోటీసులు జారీ

విజయవాడ, సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ బుధవారం సాయంత్రం నక్కల రోడ్, సూర్యారావుపేట, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆసుపత్రులు, క్లినిక్‌లలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ మాట్లాడుతూ, నగరంలోని అన్ని ఆసుపత్రులు, క్లినిక్‌లలో బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపకుండా నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే సుమారు 90 ఆసుపత్రులు, క్లినిక్‌లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.నగరంలోని పెద్ద ఆసుపత్రులు ఇప్పటికే బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధిత ఏజెన్సీలతో ఒప్పందాలు చేసుకుని వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా చిన్న ఆసుపత్రులు, క్లినిక్‌లను కూడా క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలిపి



నగరపాలక సంస్థకు అందించరాదని, అలా చేసినట్లు గుర్తిస్తే నిబంధనల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డాక్టర్ నిర్మల గ్లోరీ స్పష్టం చేశారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆసుపత్రి, క్లినిక్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ప్రజారోగ్య విభాగం సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో భారీ చేరికలు
## కారెక్కిన సీపీఐ సీనియర్ నేత కిలారు ప్రసాద్

**పాత కొత్తగూడెం 11వ డివిజన్ నుంచి చేరికలు**



ఖమ్మం, కొత్తగూడెం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: కొత్తగూడెం నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీలో బుధవారం భారీ చేరికలు జరిగాయి. ఉమ్మడి సుజాతనగర్ గ్రామపంచాయతీకి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కిలారు ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లోని 11వ డివిజన్ పాత కొత్తగూడెంకు చెందిన సుమారు వంద మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో వీరంతా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అప్రజాస్వామిక పాలన కొనసాగుతొందని, ప్రజలు ఈ పాలనతో విసుగెత్తిపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ తిరిగి కెసిఆర్ పాలన నే కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న 10 ఏళ్లు కెసిఆర్ రైతు పక్షపాతిగా పరిపాలించారు అని అన్నారు ఆ నమ్మకంతోనే కొత్తగూడెం నియోజకవర్గంలో కూడా ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ పట్ల విశ్వాసం చూపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కిలారూ ప్రసాద్ ఆయన అనుచరులకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు. చేరికల కార్యక్రమానికి ముందు పాత కొత్తగూడెం 11వ డివిజన్ నుండి కిలారి ప్రసాద్ ఆధ్వర్యంలో 100 మోటార్ సైకిళ్లతో భారీ రాలీగా తెలంగాణ భవన్ కు వచ్చారు.పార్టీలో చేరిన వారు చర్ల వీరయ్య, పడాల భాస్కర్, మేకల వెంకన్న, గౌడ్ వెంకన్న, నాగేంద్ర, అశోక్, నరేష్, సందీప్, రాకేష్, నాగరాజు, అశ్వద్ధామ, సంజయ్ భార్గవ్, శశి, సాయి



వంశీ, ఫణి కుమార్, అద్దాల రాము, శ్రీకాంత్, నరసింహ, ఆర్టీసీ రాజు, వంశీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సీనియర్ నాయకులు బీమా శ్రీధర్, మేకల నాగబాబు, కార్పొరేటర్లు బత్తుల మధు చంద్, మల్లెల రవిచంద్ర, గుణ చరిత్ముద్దంగుల మహేష్, జూనియర్ రాజేష మాదాసు పద్మ, డీకొండ సునీత, విజయ్, జగన్, సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్, బొమ్మిడి రమాకాంత్, కన్ని, బొమ్మిడి శ్రీకాంత్, సంపు, పూసల విశ్వనాథం, సచిన్, కరాటే శీను, వెంకటేష్, తాండ్ర శీను, తోగర్ రాజశేఖర్, ఆనంద్, డాబా శంకర్, నరకట్ల శేఖర్, ఇర్ఫాన్, సేవియా, పెయింటర్ రాజేష్, భూపతి శీను, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు
## ఎత్తిపోతలలో జీప్ రైడ్, జిప్ సైక్లింగ్ ప్రారంభం



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 9 ;నేటి శుభోదయ : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మాచర్ల మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతం వద్ద ఏపీ టూరిజం, రెయిన్‌బో ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలాపాలను బుధవారం వారు ప్రారంభించారు. పచ్చజెండా ఊపి సాహస క్రీడలను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే పర్యాటకులను ప్రోత్సహించారు.అనంతరం గ్రామీణ బ్యాంకు సౌజన్యంతో నాగార్జునకొండ మ్యూజియానికి సుమారు రూ.16 లక్షల విలువైన రెండు బ్యాటరీ వాహనాలను అందజేశారు. ఈ వాహనాలను కూడా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. వారసత్వ సంపద అభివృద్ధే లక్ష్యం చారిత్రాత్మక పల్నాడు ప్రాంతంలోని వారసత్వ సంపదను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సారథ్యంలో నియోజకవర్గంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందన్నారు. విజయపురిసౌత్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు మంజూరు చేస్తున్నాయని తెలిపారు.స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద విజయపురిసౌత్‌లో రూ.25 కోట్లతో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక అనుభవాన్ని పెంపొందించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. సాగర్ పరిసరాల్లో బౌద్ధ వారసత్వ కట్టడాలు, ఉద్యానవనాలు, చారిత్రక చిహ్నాల నిర్మాణంతోపాటు అనుపు ప్రాంతంలో పర్యాటక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. 3డీ హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ ఇంటరాక్టివ్ టచ్‌స్క్రీన్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు.పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యంతో వివిధ రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతోందని, పర్యాటక శాఖ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. రెయిన్‌బో ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూ.1.71 కోట్లతో ఎత్తిపోతలలో ఏర్పాటు చేసిన జీప్ రైడ్, జిప్ సైక్లింగ్‌ను పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహసీల్దార్ కిరణ్‌కుమార్, టూరిజం డీఎం కృష్ణచైతన్య, డీటీవో నాయుడమ్మ, యూనిట్ మేనేజర్ బ్రహ్మయ్య, రెయిన్‌బో ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతినిధులు ఖాజా మొయిద్దీన్, జెస్టిన్ జోసెఫ్, కూటమి పార్టీల నాయకులు గుండాల శ్రీను, రాజబోయిన మధు, వీరాస్వామి, సుధాకర్‌రెడ్డి, సైదారావు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాణి ఐ.టి.ఐ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా**

**ఐటిఐ కన్వీనర్, ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్**

ఖమ్మం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్, ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రైనీ గా పూర్తి చేసుకున్న తర్వాత కచ్చితంగా నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ నందు మీ ఐటిఐ సర్టిఫికెట్స్ తోటి ఎన్ఏపిఎస్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఎన్.ఎ.పి.ఎస్ నంబర్ పొందాలని తద్వారా వివిధ కంపెనీలలో అప్రెంటిషిప్ చేసే అవకాశాలను మెరుగు పరుచుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యా సంస్థల అధినేత, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ట్రైనీ విద్యార్థిని విద్యార్థి కష్టపడి తమ శ్రమని వృధా చేయకుండా ఇష్టంగా కంపెనీ లలో పని చేసి మంచి ప్రావీణ్యం తెచ్చుకోవాలని తద్వారా కంపెనీలలో మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ కంపెనీ లలో హెచ్.ఆర్ వారు మీ యొక్క కష్టపడే దానిని చూసి మీ యొక్క పనికి గుర్తింపుగా శాలరీ తో పాటు ఇన్సెంటివ్స్, శాలరీ పెరుగుదల మరియు కెరీర్ అడ్వాన్స్మెంట్ ఇస్తారు. కంపెనీ లో జాయిన్ అయినా కూడా కళాశాల యందు ప్లేస్ మెంట్ సెల్ నిరంతరంగా ఇన్స్టిట్యూట్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ద్వారా మీకు మెరుగైన అవకాశాలు ఇవ్వటానికి 24 గంటలు పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం దేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్ మాట్లాడుతూ కంపెనీ లలో షిఫ్ట్ విధానం, కంపనీ రూల్స్, లీవ్స్, గ్రాట్యుటీ తదితర అంశాలమీద దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులను వారి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు మరియు చదువు చెప్పిన గురువులకు సన్మాన సత్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్ మరియు ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ , దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి స్వాతి, దేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్, వివిధ ట్రేడ్స్ ల ట్రైనింగ్ ఆఫీసర్స్ రవళిక, అస్మత్, ప్రవీణ్, యుగంధర్, శివ, యాకూబ్ పాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రాడ్యుయేషన్ డే ను విజయవంతం చేశారు.

## నిజం గెలిచింది పేరుతో తెలుగుదేశం కొవ్వొత్తుల ప్రదర్శన



భద్రాచలం, సెప్టెంబర్ 09, నేటి శుభోదయ ::: ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ గత ప్రభుత్వం అరెస్ట్ చేసి మూడేండ్లు అయిన సందర్భం గా బుధవారం నిజం గెలిచింది పేరుతో తెలుగుదేశం కొవ్వొత్తుల ప్రదర్శన జరిపింది. భద్రాచలం లోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ ఆద్వర్యం లో చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు మూడేళ్లు అయిన సందర్భంగా నిజం గెలిచింది అనే పేరుతో కొవ్వొత్తులతో దీపాలు వెలిగించినట్లు ఆ పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ తెలిపారు. చంద్రబాబు ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో కోర్టుకు తీసుకెళ్లారు. 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో బంధించారని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను బ్లాక్ డే గా ఈ కార్యక్రమం జరిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడాలి తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి చిట్టిబాబు, నూతలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వరరావు, కొడాలి లక్ష్మీ నరసింహ రావు, కొండవీటి చిరంజీవి, బాచినేని రాంబాబు, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, కొండవీటి రమేష్, మద్దిపాటి రాము, పోటు రాంబాబు, రాకేష్ రాకేష్ నూతలపాటి కృష్ణ పాల్గొన్నారు.

## పీజీటీ టీచింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి




ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 9 ; నేటి శుభోదయ వెల్దుర్తి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించిన మహాత్మ జ్యోతిబాపూలే ఏపీ బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పీజీటీ బోధనా ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ పరమేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్ (ఫిజికల్, బయాలజీ), సోషల్ తదితర సబ్జెక్టుల బోధనకు అభ్యర్థులు సంబంధిత పీజీతో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో భాగంగా డెమో క్లాస్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించి తుది ఎంపిక చేపడతామని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాల కావడంతో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు 91822 05634, 83175 96367 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## యాడికి అయ్యప్ప స్వామి
## ఆలయంలో వైభవంగా పడిపూజ, అన్నదానం



యాడికి సెప్టెంబర్ 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం స్వామివారి పడిపూజ, భజన కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో భాగంగా స్వామివారికి విశేష అభిషేకాలు, దివ్య అలంకరణలు చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా సమయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలపించిన భజన సంకీర్తనలు, శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.అనంతరం ఆలయం వద్ద భక్తులకు భిక్ష (అన్నదాన) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి యాడికి గ్రామానికి చెందిన దాసరి గోపాల్ దాతగా వ్యవహరించారు. పూజ ముగిసిన అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాద వితరణతో పాటు భిక్ష సదుపాయం కల్పించారు. ఈ పడిపూజ ఉత్సవంలో యాడికి మరియు పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కృపాకటాక్షాలు పొందినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు, గురుస్వాములు తెలిపారు...

## నేడు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



దుర్గి : ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 09; నేటి శుభోదయ : దుర్గి/రెంటచింతల: 'మీ భూమి--మీ హక్కు' పథకం ద్వారా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను గురువారం రైతులకు పంపిణీ చేయనున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రైతులకు పాసుపుస్తకాలను స్వయంగా అందజేయనున్నారు. అదేవిధంగా రెంటచింతల మండలం మంచికల్లు గ్రామంలోనూ రైతులకు నూతన పాసుపుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది.శ్యామరాజుపురం గ్రామంలో 857 మంది, మంచికల్లు గ్రామంలో 729 మంది రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది. రైతులు కార్యక్రమానికి హాజరై పాసుపుస్తకాలను స్వీకరించాలని కోరింది.

## మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 09; నేటి శుభోదయ : మాచర్ల: మహిళల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని కె.సి.పి సంస్థల చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 12న ఉచిత క్యాన్సర్ అవగాహన, వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కె.సి.పి సీనియర్ జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ తెలిపారు. కె.సి.పి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఇతర కారణాలతో మహిళల్లో పలు రకాల అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు వైద్య పరీక్షలు, వ్యాధులపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 12న శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కె.సి.పి జనరల్ స్టోర్ సమీపంలోని వెలగపూడి లక్ష్మణ దత్ ఆడిటోరియంలో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. నందమూరి బసవతారకం-ఇండో అమెరికన్ క్యాన్సర్ సంస్థకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఉదరం, రొమ్ము, ఛాతీ, గర్భాశయ సంబంధిత వ్యాధులపై పరీక్షలు నిర్వహించడంతోపాటు వ్యాధులపై అవగాహన, అవసరమైన వైద్య సలహాలు అందిస్తారన్నారు. ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, పాప్‌స్మియర్, మెమోగ్రఫీ తదితర ఖరీదైన పరీక్షలను సైతం ఉచితంగా నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని వెంట తీసుకురావాలని కోరారు.సమావేశంలో కె.సి.పి హెచ్‌ఆర్ ఉదయ్‌కుమార్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సభ్యులు, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షుడు పఠాన్ నాగూర్‌వలి, ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు తదితరు

## రాజేంద్రనగర్ పత్తి కుంటలో
## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నేటి శుభోదయ, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పరిధిలోని హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎస్సీ సత్యనారాయణ రెడ్డి, డిఈ యాదయ్య, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వాయిస్ శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి బాబురావు, ఈ వేణుగోపాల్, కాంట్రాక్టర్ బ్రహ్మం పాల్గొని నిమజ్జనం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. టెండర్లు పూర్తయిన పనుల పురోగతి ఏ స్థాయిలో ఉందో అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని, పారిశుధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, భద్రతా చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## 'నాటుసారాయి తయారు చేసినా,
## రవాణా చేసినా, విక్రయించినా సహించేది లేదు..'

**- సారాయి కేసుల్లో నిందితులుగా ఉన్న ఇద్దరిపై పీడీ యాక్ట్ అమలు.!**

**- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వై. శ్రీలత**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె):పలు సారాయి కేసుల్లో నిందితులుగా ఉన్న ఇద్దరిపై పీడీ యాక్ట్ అమలు చేసి, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వై. శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడ జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వై. చైతన్య మురళి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం నార్త్, సౌత్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం గ్రామానికి చెందిన వల్లూరి దుర్గారావు (అలియాస్ పెద్ద దుర్గ), రాజానగరం మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన చిటికిన నాగేశ్వరరావులపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడంతో వారిని అరెస్టు చేసి కేంద్ర కారాగారానికి తరలించారు.జిల్లాలో నాటుసారాయి తయారు చేసినా, రవాణా చేసినా, విక్రయించినా సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సారాయి తయారీ, విక్రయాల సమాచారం ఉన్నవారు 14405 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఇవ్వాలి



మాచర్ల ;ఆర్ సి ఇన్చార్జ్ సెప్టెంబర్ 9; నేటి శుభోదయ మాచర్ల: అర్హత ఉన్న వర్కింగ్ జర్నలిస్టులను అనర్హులుగా గుర్తించడం వివక్షకు గురిచేయడమేనని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎం.ఆర్.ఆర్. న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.రాజా ఆవేదన వ్యక్తం చేశారు. మాచర్ల పట్టణంలోని ఎం.ఆర్.ఆర్. న్యూస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీడియా రంగంలోకి సరైన అవగాహన, అనుభవం లేని కొందరు ప్రవేశించడం వల్ల పాత్రికేయ రంగానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరంతరం పనిచేస్తున్న కలం శ్రామికులకు తగిన గుర్తింపు, గౌరవం లభించడం లేదని పేర్కొన్నారు. చిన్న, పెద్ద పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా నిబంధనలను అమలు చేయాలని కోరారు.అక్రిడిటేషన్ ప్రక్రియలో వెరిఫికేషన్ లోపాల కారణంగా అర్హులైన జర్నలిస్టులు నష్టపోతున్నారని ఎం.రాజా అన్నారు. కేవలం అక్రిడిటేషన్ ఉన్నవారికే కాకుండా, గుర్తింపు పొందిన మీడియా సంస్థల్లో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల సేవలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు బస్, రైల్వే, అసెంబ్లీ, మీడియా గ్యాలరీ, టోల్‌గేట్ పాస్‌లతో పాటు జర్నలిస్టు కుటుంబాలకు హెల్త్‌కార్డుల వంటి సౌకర్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇన్సూరెన్స్ పాలసీని ఐదేళ్లకు పెంచి, ప్రమాదవశాత్తు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం అందించాలని కోరారు.50 ఏళ్లు దాటిన అనుభవజ్ఞులైన జర్నలిస్టులకు నెలకు రూ.25 వేల పెన్షన్, వాహనాలు, వీడియో కెమెరాల కొనుగోలుపై 50 శాతం సబ్సిడీ, అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు ఎం.రాజా విజ్ఞప్తి చేశారు

# సి. ఎం. చంద్రబాబు ను అరెస్ట్ చేయించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

పెనమలూరు, సెప్టెంబర్ 9 నేటి శుభోదయ: జగన్ రెడ్డి రాక్షస పాలనపై "నిజం గెలిచి" మూడేళ్లు పూర్తయిన సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం యనమలకుదురు లో నిర్వహించిన కొవ్వొత్తుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్రమ కేసుపెట్టి చంద్రబాబు ని 53 రోజులు అరెస్టు చేయించి ఈరోజుకి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యనమలకుదురు పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున, తెల్లవారుజామున ప్రజా సమస్యలపై పోరాడి, ప్రశాంతంగా బస్సులో నిద్రపోతున్న ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసిన అనుభవం కలిగిన నాయకుడు, ఐదు దశాబ్దాలు ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి దేశ రాజకీయాల్లోనే చరిత్ర సృష్టించిన నాయకుడు, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించే గొంతును అణచివేయాలనే కుట్రతో అప్పటి సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాలతో పోలీసు బలగాలను చుట్టు ముట్టించి, నంద్యాలలో బస్సు తలుపులు బాదుతూ, తీవ్ర ఆందోళన వాతావరణం సృష్టిస్తూ నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని , ఈ కుట్ర పన్నిన అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం ఆ సమయంలో దర్జాగా దేశం వెలుపల ఉండటం, ఈ అరెస్టు వెనుక ఉన్న కక్షసాధింపు రాజకీయాన్ని స్పష్టం చేసింది అన్నారు. కానీ ఆ కుట్ర ఒక రాజకీయ సునామీకి నాంది అని కుట్రదారులు ఊహించలేకపోయారు అన్నారు. ఉదయానికే దావానలంలా ఆ వార్త దేశవిదేశాలకు పాకిందని ,అరెస్టు చేసి బంధించారనే వార్త వినగానే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు, అభిమానులు, ఐటీ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు అని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి, చంద్రబాబు నాయుడు ఈ అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారు అని గొంతు విప్పి నినదించారు అన్నారు. రోడ్లన్నీ జనాందోళనలతో నిండిపోయాయని, మహిళలు, యువకులు, వృద్ధులు అని తేడా లేకుండా వేలాది మంది కదలివచ్చి రహదారులపైకి వచ్చారు అన్నారు. ఆయనను రాజమండ్రికి తరలిస్తుండగా జనం అడ్డుగా నిలిచారనీ అయితే, వ్యవస్థలపై ఉన్న గౌరవంతో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేతులు జోడించి, న్యాయవ్యవస్థపై నమ్మకంతో సంయమనం పాటించండి అని సందేశమిస్తూ చట్టానికి పూర్తిగా సహకరించారని గుర్తు చేశారు. ఆ తర్వాత జరిగింది చరిత్ర. అక్రమ అరెస్టుతో ఒక నాయకుడిని, ఆయన ఆశయాలను బంధించలేరని కాలం నిరూపించిందన్నారు. రాజమండ్రి జైలు గోడల మధ్య ఆయన ఉన్న ప్రతి రోజు, బయట ప్రజల్లో ఆగ్రహ జ్వాల రగిలింది. జైల్లో ఎన్ని వేధింపులకు గురిచేసినా, ధైర్యం సడలని ఆ మహానాయకుడి పట్టుదలే ప్రజలకు కొండంత అండగా నిలిచింది. న్యాయస్థానాల్లో వాదనలు, వీధుల్లో ప్రజాపోరాటాలు ఒకటై అన్యాయంపై సమరం చేశాయి. ఆంధ్రాలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు నిరసన జ్వాలలు పాకాయి. అది చూసిన ప్రపంచం ఆ నాయకుడి గొప్పతనాన్ని మరోసారి గుర్తుచేసుకుంది అన్నారు. అంతిమంగా నిజమే గెలిచింది. రాజ్యాంగబద్ధమైన న్యాయస్థానాలు ఆ కేసుల వెనుక ఉన్న అసలు రంగును గుర్తించి ఆయనకు విముక్తి ప్రసాదించాయి. ఐదు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అన్ని రోజులు ప్రజలకు దూరంగా ఉన్నది లేదు. జైలు నుండి విడుదలైన ఆయనను చూసేందుకు రాజమండ్రి నుండి అమరావతి వరకు జనం బారులు తీరారు. మధ్యాహ్నం మొదలైన ఆయన ప్రయాణం మరుసటి రోజు వరకు సాగిందంటే ప్రజలు ఏ స్థాయిలో రోడ్లపైకి వచ్చారో అర్థం చేసుకోవచ్చు. ఆ అరెస్టుతో ఒక నాయకుడిని రాజకీయంగా, భౌతికంగా జైల్లో సమాధి చేయాలనుకున్న వారికి, ప్రజలే తమ తీర్పుతో కోలుకోలేని దెబ్బ కొట్టారు. కుట్రలు, కుతంత్రాలు తాత్కాలికంగా భయాన్ని కలిగించవచ్చేమో కానీ, నిజాయితీ, ప్రజాదరణ ముందు అన్యాయం ఎప్పుడూ తలవంచక తప్పదని ఈ ఘట్టం నిరూపించింది. నిజం గెలిచింది.పాలనకు, పాలకులకు అర్థాన్ని మార్చి, ప్రజల అభివృద్ధే ఉచ్ఛ్వాస, నిశ్వాసాలుగా రాజకీయ ప్రస్థానం సాగించిన నాయకుడి అక్రమ అరెస్టుకు రెండేండ్లు గడిచిందని,రాజకీయ కక్ష సాధింపులతో దేశం గర్వించే రాజనీతిజ్ఞుడు అరెస్టు తెలుగు ప్రజల గుండెల్లో తీవ్ర మనోవేదానికి గురి చేసిందన్నారు.దేశాన్ని నివ్వెరపరిచిన...ప్రభుత్వ టెర్రరిజం పతాకస్థాయికి చేర్చిన అరెస్టు అది దేశం లో కోట్లమంది ప్రజల గుండెలను బరువెక్కించిన అరెస్టు అది ప్రపంచంలో ఎన్నడూ లేనివిధంగా ఒక రాజకీయ నాయకుడి కోసం 70 దేశాల్లో ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేశారని,నిద్రాణమై, భయకంపితులై ఉన్న ప్రజల్లో తిరుగుబాటు తీసుకువచ్చి యావత్తు తెలుగు ప్రజానీకం చంద్రబాబు కి అండగా నిలిచారు అన్నారు.అరాచకాన్ని ప్రశ్నించేందుకు కుల, మత, ప్రాంత, వర్గ భేదం లేకుండా తెలుగు జాతి గళమెత్తిన రోజు అన్నారు.ప్రజాస్వామ్యం కోసం రాజకీయ ప్రయోజనాలు వదులుకునే నేతను అప్రజాస్వామ్యకంగా అరెస్టు చేస్తే దేశ విదేశాలలో ఉన్న తెలుగు వారందరూ నివ్వెరపోయారన్నారు.విధ్వంస ప్రభుత్వ పతనానికి నిశ్శబ్ద విప్లవంతో నాంది పలికిన రోజు అన్నారు.చరిత్ర క్షమించని తప్పు చేసిన వారిని భూస్థాపితం చేసేందుకు అడుగులు పడ్డాయని తెలిపారు. నాడు ఇదే రోజు ప్రతిపక్షంలో ప్రజల కోసం పోరాడుతూ అయన బస్సులోనే బస చేశాడు. నేడు సిఎం హోదాలో ప్రజల కోసం తపిస్తూ వరదల్లో ఉన్న వారిని ఆదుకోవడం కోసం నేడు కూడా బస్సులోనే ఉంటున్నాడు. ప్రజలే ఫస్ట్ అని భావించే నాటి అరెస్టును ఆయన మరిచిపోయి ఉండొచ్చు కానీ తెలుగు జాతి మాత్రం మరిచిపోదు. ఆ అక్రమ అరెస్టును గుర్తుచేసుకుని మరింత కసిగా, పట్టుదలగా ఆయన కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరాటానికి, ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ కోరారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కార్యకర్తలపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, మొక్కపాటి శ్రీనివాస్ ఒక్క పార్టీ సతీష్ బాజీలు గురుస్వామి, భూఖ్య రాజ,ఎడ్లపల్లి సురేష్,బలగం నాగరాజు,దివి ఉమామహేశ్వరరావు, చిత్రావూరి శేషు, తాడిశెట్టి ప్రసాద్, కందుల శివరావు, బొంగ బాలస్వామి, దాసరి జగన్మోహన్రావు, వీరంకి శశికాంత్,కొక్కిలిగడ్డ సంగీతరావు,సంపర శేఖర్,భూ బిచ్చాలి సరస్వతి,షేక్ సాదిక్ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెనమలూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల వినూత్న నిరసన



పెనమలూరు, సెప్టెంబర్ 9 నేటి శుభోదయ: చంద్రబాబు నాయుడు అరెస్టై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశానుసారం క్లస్టర్ నెంబర్ 6 పెనమలూరు మండలం పార్టీ ఆధ్వర్యంలో పెనమలూరు గ్రామంలో స్థానికులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసనను వ్యక్తం చేశారు.చంద్రబాబుపై పెట్టిన కేసులు, ఆయన అరెస్టు వెనుక రాజకీయ కుట్ర ఉందని టీడీపీ శ్రేణులు ఆరోపించాయి.చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చంద్రబాబు వెంటే ఉంటామని కార్యకర్తలు స్పష్టం చేశారు.చంద్రబాబు అరెస్టు ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పెనమలూరులో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా టీడీపీ శ్రేణులు మరోసారి తమ సంఘీభావాన్ని చాటాయి. ఈ కార్యక్రమంలో మారుపూడి ధన కోటేశ్వరరావు కోయ ఆనందప్రసాద్ అబ్దుల్ సలాం పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

## హైదరాబాద్ ఔషధ సరుకు రవాణాలో దేశంలోనే అగ్రస్థానం

**-- జీఎంఆర్ విమానాశ్రయ సీఈఓ కథీర్ కథీరవన్**




శంషాబాద్, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ: హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఔషధాల సరుకు రవాణాలో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదుగుతోందని జీఎంఆర్ విమానాశ్రయ సీఈఓ కథీర్ కథీరవన్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఔషధ, జీవశాస్త్ర రంగాలను ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించడంలో విమానాశ్రయం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 1.79 లక్షల మెట్రిక్ టన్నుల సరుకును రవాణా చేయగా, ఎగుమతి చేసిన సరుకులో 61 శాతం ఔషధాలేనని వెల్లడించారు. ఔషధాలు, త్వరగా పాడయ్యే వస్తువుల కోసం ప్రత్యేక ఉష్ణోగ్రత నియంత్రణ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2 నుంచి 8 డిగ్రీలు, 15 నుంచి 25 డిగ్రీల ఉష్ణోగ్రతలతో పాటు మైనస్ 20 డిగ్రీల వరకు చల్లని నిల్వ సదుపాయం ఉందన్నారు. కొత్త సరుకు రవాణా భవనం ద్వారా ఏడాదికి మరో 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం పెరగనుందని చెప్పారు. విమానం వరకు సరుకును తరలించే సమయంలోనూ ఉష్ణోగ్రత మారకుండా ప్రత్యేక చల్లని వాహనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

## జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ నుండి జిల్లా పబ్లిసిటీ సెల్ కన్వీనర్ గా నియామక పత్రాన్ని అందుకుంటున్న ఆనంద్ వ్యాస్

**జిల్లా పబ్లిసిటీ సెల్ కన్వీనర్ గా ఆనంద్ వ్యాస్ నియామకం**



సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (నేటి శుభోదయ) : భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా పబ్లిసిటీ సెల్ కన్వీనర్ గా రాంగోపాల్ పేట్కు చెందిన బిజేపీ సీనియర్ నాయకులు ఆనంద్ వ్యాస్ నియమించబడ్డారు. ఈ మేరకు జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు గుండుగోని భరత్ గాడ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ వ్యాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా స్థాయి పదవిని అప్పగించిన భరత్ గౌడ్ కు ధన్యవాధాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, పార్టీ కార్యక్రమాలను తనవంతుగా విస్తృత ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శులు సారంగపాణి, నెమలి ఆనంద్. రమేష్ రామ్. జిల్లా కార్యాలయ కార్యదర్శి కిరణ్ కుమార్, రాంగోపాల్ పేట్ డివిజన్ అధ్యక్షులు భవర్లాల్ సందీప్ వర్మ, ప్రధాన కార్యదర్శి అనిష్ పర్మ తదితరులు పాల్గొని ఆనంద్ వ్యాస్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన మాజీ కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

వనస్థలిపురం; సెప్టెంబర్, 9 నేటి శుభోదయ : వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ శ్రీ అశోక్ రెడ్డి గారిని కలిసి వనస్థలిపురం డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.డివిజన్‌లోని కొన్ని కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వనస్థలిపురం డివిజన్‌కు అవసరమైన డ్రైనేజీ పనులను మంజూరు చేసి, సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ శ్రీ అశోక్ రెడ్డి గారిని కోరారు.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, కాలనీలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయడమే తమ లక్ష్యమని శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.



## స్పీకర్ తల్లిపై వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

## తాతా మధు, నవీన్‌రెడ్డిలు క్షమాపణ చెప్పాలని డిమాండ్




శంషాబాద్, సెప్టెంబర్ 08, నేటి శుభోదయ: రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు వచ్చిన వ్యాఖ్యలను నిరసిస్తూ శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పార్టీ శంషాబాద్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, పిల్లనగ్రోవి సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జలపల్లి నరేందర్, రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం రోడ్డు షో నిర్వహించి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్పీకర్ కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని నాయకులు అన్నారు. తాతా మధు, నవీన్‌రెడ్డిలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవాలని గుత్తా సుఖేందర్‌రెడ్డిని కోరారు. రాజకీయాల్లో వ్యక్తిగత, కుటుంబపరమైన వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

## దుఃఖం లో భరోస ఇవ్వడం మానవత్వానికి ప్రతీక

**– రాజేశ్వర్‌రెడ్డి, మహేష్‌ప్రసాద్ లను కుటుంబాలను పరామర్శించిన జర్నలిస్టు నాయకులు**



నేరేడ్ మెట్ , సెప్టెంబర్ 9:ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను పరామర్శించి, వారి దుఃఖంలో సైతం భాగస్వాములమని భరోసగా నిలిచారు జర్నలిస్ట్ నాయకులు. మల్కాజిగిరి, నగరంలోని అల్వాల్ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టు నాయకులు చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి వెళ్లి ఇటీవల మాతృ, పితృ వియోగాలకు గురైన రెండు కుటుంబాలను కలసి పరామర్శించారు.మల్కాజిగిరి ప్రాంతంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న కె.ఆర్.ఆర్. ట్రస్ట్ నిర్వాహకులు కె. రాజేశ్వర్‌రెడ్డి మాతృమూర్తి ప్రమీల ఇటీవల మృతి చెందడంతో జర్నలిస్టు నాయకులు వారి స్వగ్రామమైన ఆకునూరుకు వెళ్లి రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుక్కా రవి, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డమీది గిరి తదితరులు రాజేశ్వర్‌రెడ్డిని ఓదార్చి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా సుక్కా రవి, గడ్డమీది గిరి మాట్లాడుతూ.. రాజేశ్వర్‌రెడ్డి తల్లిదండ్రులు ఎంతో మంచితనం, ఆత్మీయత, మానవతా విలువలతో జీవించిన వ్యక్తులని, వారితో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో మంచి జ్ఞాపకాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. రాజేశ్వర్‌రెడ్డి సైతం సౌమ్య స్వభావంతో, అందరినీ ఆత్మీయంగా పలకరించే స్నేహశీలి అని, జర్నలిస్టు వర్గాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉందని అన్నారు. తల్లిని కోల్పోయిన బాధను మాటల్లో చెప్పలేమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి జర్నలిస్టు సమాజం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.- జర్నలిస్ట్ మహేష్ ప్రసాద్ కు పరామర్శ : - నేరేడు మెట్ ఈనాడు సీనియర్ జర్నలిస్టు కన్నోజు మహేష్‌ప్రసాద్ తండ్రి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని కూడా జర్నలిస్టులు పరామర్శించారు. మహేష్‌ప్రసాద్‌ను ఓదార్చి, తండ్రి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ ప్రసాద్ స్నేహశీలి, సౌమ్యుడు, సహచరులతో ఆత్మీయంగా మెలిగే వ్యక్తి అని, అలాంటి వ్యక్తి కుటుంబంలో చోటుచేసుకున్న విషాదం తమను కూడా కలిచివేసిందని పేర్కొన్నారు.- జీవితంలో ఆప్తులను కోల్పోయిన సమయంలో మాటలకంటే తోడుగా నిలిచే మనుషులే గొప్ప ధైర్యాన్ని ఇస్తుందని , కావున జర్నలిస్టు మిత్రుల కుటుంబాల్లో విషాదం చోటుచేసుకున్నప్పుడు తామంతా ఒక కుటుంబంలా అండగా నిలుస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుక్కా రవి, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డమీది గిరి, ఈనాడు సీనియర్ పాత్రికేయులు తిరునగరి రమణయ్య, కాకుమాని సుబ్బారావు, సాక్షి మాజీ పాత్రికేయులు కొమ్ము యాదయ్య, ప్రముఖ న్యాయవాది నరసింహారావు, ఆర్థిక నిపుణులు లలిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి--బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



ఎల్బీనగర్; సెప్టెంబర్, 9 నేటి శుభోదయ : బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా,వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు మరియు ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలు,దుష్ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఎమ్మెల్యేలు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,శ్రీ.బండారు లక్ష్మారెడ్డి,శ్రీ.పల్ల రాజేశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ మధుసూదన్ చారి గార్లు ఈ మేరకు తెలంగాణ డీజీపీకి మహేష్ మురళీధర్ భగవత్ [illegible] గారికి బీఆర్ఎస్ శాసనసభాపక్షం తరపున ఫిర్యాదు అందజేశారు.రెండు రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి,దురుసు ప్రవర్తన ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కావాలనే ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫేక్/ఏఐ జనరేటెడ్ చిత్రాలను నిజమైనవిగా చూపిస్తూ ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడంతో పాటు ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ శాసనసభా పక్షం పేర్కొంది.సైబర్ క్రైమ్ విభాగం వెంటనే ఫేక్,మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలు పోస్టులను గుర్తించి దర్యాప్తు చేయాలి.వాటిని రూపొందించి అప్‌లోడ్ చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించాలి.చిత్రాలపై సాంకేతిక ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించాలి.సైబర్ క్రైమ్, పరువునష్టం,తప్పుడు సమాచార ప్రచారం తదితర వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి.సంబంధిత డిజిటల్ ఆధారాలు,అకౌంట్ వివరాలు, ,టైమ్‌స్టాంప్‌లు,మెటాడేటాను భద్రపరచాలి.తప్పుడు మార్ఫింగ్ కంటెంట్ వ్యాప్తిని అడ్డుకుని ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలి.రాజకీయ భేదాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై కల్పిత డిజిటల్ కంటెంట్‌ను తయారు చేసి ప్రచారం చేయడం సమర్థనీయం కాదని బీఆర్ఎస్ శాసనసభాపక్షం స్పష్టం చేసింది.అలాగే అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో పోలీసుల వైఖరిపై, అలాగే సంబంధిత కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాతంగా,అత్యవసరంగా దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.

## గుడిసె యాదయ్యను పరామర్శించిన ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు



నేటి శుభోదయ, రాజేంద్రనగర్: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు గుడిసె యాదయ్యను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వై శ్రీధర్, శీలం తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, నోముల రామ యాదవ్, సదాల వెంకట్ రెడ్డి, శివ ముదిరాజ్, పచ్చ శ్రీనివాస్, పంబాల రాజు, జగదీష్, వేణుగోపాల్, బాబురావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బిఆర్ఎస్'బాకీ కార్డు'ల డ్రామాపై కాంగ్రెస్ విరుచుకుపాటు

**– పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలేవని నిలదీసిన పులి శివకుమార్**



నేటి శుభోదయ కూకట్పల్లి న్యూస్ సెప్టెంబర్ 9, 2026.:శాసనసభ వేదికగా ప్రజల సమస్యలు చర్చించకుండా నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, అసూయ, ద్వేషం గుప్పించడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకుల వైఖరిపై బాలానగర్ కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులకు కనీస సహనం, ఓపిక లేకపోవడం శోచనీయమని పులి శివకుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ నేతలు "బాకీ కార్డులు" పంచుతూ తిరగడంపై ఘాటుగా స్పందించారు... పదేళ్ల తమ హయాంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ బిఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. హామీల అమలుపై నిలదీత: దళిత ముఖ్యమంత్రి ఏరి: దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి ఎన్నికల తర్వాత కెసిఆర్ పీఠమెక్కారని, అప్పుడు ఈ బాకీ కార్డు ఏమైందని నిలదీశారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.మూడు ఎకరాల భూమి ఏది: ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోనప్పుడు బిఆర్ఎస్ నాయకుల బాకీ కార్డు ఎందుకు బయటకు రాలేదని ఎండగట్టారు.రేషన్ కార్డులు నిరాకరణ: పదేళ్ల సుదీర్ఘ పాలనలో ఒక్క కొత్త తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అప్పుడు ప్రజలకు బిఆర్ఎస్ బాకీ పడలేదా అని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ నిర్లక్ష్యం: రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించక పేదలు ఆస్పత్రుల్లో అల్లాడిపోయినప్పుడు బిఆర్ఎస్ బాకీ కార్డు ఏమైందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా విమర్శలు పక్కన పెట్టి, పదేళ్ల తమ అధికారంలో ఎన్ని హామీలు పూర్తయ్యాయో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం ద్వేషాన్ని చిమ్మడం మాని, తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వానికి సహకరించాలని బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ కోరారు. గుడిసె యాదయ్యను పరామర్శించిన ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు నేటి శుభోదయ, రాజేంద్రనగర్: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు గుడిసె యాదయ్యను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వై శ్రీధర్, శీలం తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, నోముల రామ యాదవ్, సదాల వెంకట్ రెడ్డి, శివ ముదిరాజ్, పచ్చ శ్రీనివాస్, పంబాల రాజు, జగదీష్, వేణుగోపాల్, బాబురావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## నంద్యాల నుంచి తిరుపతి, విశాఖపట్నం వైపు వెళ్ళు ప్రయాణికులకు శుభ వార్త

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళ్ళు రైలు ప్రయాణికులకు, విశాఖపట్నం వైపు వెళ్ళే ప్రయాణికులకు దక్షిణ కోస్తా రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. ఇక నుండి ప్రతి గురువారం, ఆదివారం తిరుపతి నుండి విశాఖపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు నెం: 08509 తిరుపతిలో ఉదయ. 9:50 గంటలకు బయలుదేరి, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:40 గంటలకు నంద్యాల చేరుకుని, మార్కాపురం, గుంటూరు, విజయవాడ మీదుగా మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని. రైలు నెం: 08510 ప్రతి సోమవారం, శుక్రవారం రాత్రి 7:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, ప్రతి మంగళవారం, శనివారం ఉదయం 7:25 గంటలకు నంద్యాల చేరుకుని, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:45 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. .ఈ రైలు ట్రైన్ అన్ డిమాండ్ తో 22 సర్వీసులు నవంబర్ నెల వరకు ఇటు తిరుపతి, విశాఖపట్నంకు నంద్యాల జిల్లా వాసులు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల నుంచి తిరుపతి,

## విశాఖపట్నం వైపు వెళ్ళు ప్రయాణికులకు శుభ వార్త

**– నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళ్ళు రైలు ప్రయాణికులకు, విశాఖపట్నం వైపు వెళ్ళే ప్రయాణికులకు దక్షిణ కోస్తా రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. ఇక నుండి ప్రతి గురువారం, ఆదివారం తిరుపతి నుండి విశాఖపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు నెం: 08509 తిరుపతిలో ఉదయ. 9:50 గంటలకు బయలుదేరి, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:40 గంటలకు నంద్యాల చేరుకుని, మార్కాపురం, గుంటూరు, విజయవాడ మీదుగా మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని. రైలు నెం: 08510 ప్రతి సోమవారం, శుక్రవారం రాత్రి 7:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, ప్రతి మంగళవారం, శనివారం ఉదయం 7:25 గంటలకు నంద్యాల చేరుకుని, గుంతకల్లు మీదుగా సాయంత్రం 6:45 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. .ఈ రైలు ట్రైన్ అన్ డిమాండ్ తో 22 సర్వీసులు నవంబర్ నెల వరకు ఇటు తిరుపతి, విశాఖపట్నంకు నంద్యాల జిల్లా వాసులు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## ‘తెలుగు జాతి చరిత్రలో సెప్టెంబర్ 9 చీకటి రోజు..’

**– చంద్రబాబు అక్రమ నిర్బంధం గొడ్డలి పార్టీ పతనానికి పునాది.!**

**– అక్రమ నిర్బంధాన్ని జయించి.. చివరికి నిజం గెలిచింది..!**

**– రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి..!**




కోరుకొండ, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తెలుగు జాతి చరిత్రలో సెప్టెంబర్ 9వ తేదీని ఎన్నటికీ మరచిపోలేమని, ఇదే రోజున అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో అరెస్ట్ చేసి 53 రోజులపాటు జైలులో నిర్బంధించిందని రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు.మూడేళ్ల క్రితం జరిగిన ఆ చీకటి రోజును గుర్తు చేసుకుంటూ బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 53 కొవ్వొత్తులు వెలిగించి, ‘నిజం గెలిచింది’ అంటూ చంద్రబాబు నాయుడు గారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ‘బొడ్డు’ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులతో అరెస్ట్ చేసి 53 రోజులపాటు నిర్బంధించడం నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడిని రాజకీయ కక్షతో ఇబ్బందులకు గురిచేసినా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం చంద్రబాబు గారికి అండగా నిలిచిందని పేర్కొన్నారు.సెప్టెంబర్ 9 తెలుగు జాతి చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, అదే సమయంలో ప్రజా వ్యతిరేక పాలనకు, గొడ్డలి పార్టీ పతనానికి పునాది పడిన రోజు కూడా ఇదేనని బొడ్డు అన్నారు.అక్రమ నిర్బంధం, రాజకీయ వేధింపులు, కుట్రలను ధైర్యంగా ఎదుర్కొని చంద్రబాబు నాయుడు బయటకు వచ్చారని, చివరికి ధర్మం, న్యాయం, ప్రజల విశ్వాసం గెలిచాయని ‘నిజం గెలిచింది’ అని బొడ్డు స్పష్టం చేశారు. చంద్రబాబు పోరాట స్ఫూర్తి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి తెలుగుజాతికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

## నిజం గెలిచింది, నీతి నిలిచింది

**– చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు– కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం – నాటి చీకటి రోజుకు నిరసనగా**

**– 53 కొవ్వొత్తులు వెలిగించిన మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై గత వైసీపీ పాలకులు బనాయించిన అక్రమ కేసుల కుట్ర వీగిపోయిందని, అంతిమంగా ‘నిజం గెలిచి, నీతి నిలిచింది’ అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, ఆనాడు ఆయనను నిర్బంధించిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం భారీ బహిరంగ సభను నిర్వహించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లు 53 కొవ్వొత్తులు వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లు మాట్లాడుతూ సరిగ్గా మూడేళ్ల క్రితం (9 సెప్టెంబర్ 2023) వేళ రాజకీయ దురుద్దేశంతో, కక్షపూరితంగా జగన్ ప్రభుత్వం చంద్రబాబు ని నంద్యాలలో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిందని గుర్తుచేశారు. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు ప్రజల ఆశీస్సులు, న్యాయస్థానాల తీర్పులతో కడిగిన ఆణిముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని అన్నారు. ప్రజాబలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కి శ్రీరామరక్ష అని, నాడు చీకటి రోజును సృష్టించిన వారికి ప్రజలే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. నాటి అక్రమ అరెస్టు, 53 రోజుల నిర్బంధానికి నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సేవకే అంకితమైన చంద్రబాబు నాయుడు కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా ‘నిజం గెలిచింది’ నినాదంతో ప్రజలు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు గారికి సంఘీభావం ప్రకటించారని అన్నారు . ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, డాక్టర్ బాబాన్ , చాబోలు ఇలియాస్ , మునియార్ ఖలీల్ , జిల్లెల్ల శ్రీరాములు, జైనాబి, మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్, చలం బాబు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం




మాచర్ల సెప్టెంబర్ 09 నేటి శుభోదయ : మాచర్లలోని 4 వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు.ఈ సందర్భంగా పౌష్టికాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను నిర్వహించి, వివిధ రకాల ఆహార పదార్థాల్లో లభించే పోషక విలువలను వివరించారు. చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో కృష్ణ వేణి , సూపర్‌వైజర్ దుర్గ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుందర లీల,కమల,జయలక్ష్మీ, సహాయకులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో జిల్లాకు ప్రాధాన్యత





ఖమ్మం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: కరీంనగర్ పట్టణంలో 6–8 తేదీల్లో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో జిల్లా కు అత్యంత ప్రాధాన్యత లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తోట రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శిగా రావి శివరామకృష్ణ ఎన్నిక కాగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గాదె లక్ష్మీనారాయణ( జిల్లా కేంద్రం )నిమ్మటూరి రామకృష్ణ (సత్తుపల్లి )పిట్టల మల్లయ్య (గ్రామపంచాయతీ యూనియన్) చెరుకూరి సీతామాలక్ష్మి (అంగన్వాడి రంగం) పేరబోయిన మోహన్ రావు (ఆటో రంగం ) రంగాల నుండి ఎన్నికైనట్లు ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగు నరసింహారావు, బిజి క్లైమెట్ ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికైన తోట రామాంజనేయులు, రావి శివ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో కార్మిక ఉద్యమ బలోపేతానికి కృషి చేస్తామని అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## వాణి ఐ.టి.ఐ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ముఖ్య అతిథిగా విచ్చేసిన**

**ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్, ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్**




ఖమ్మం, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్, ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రైనీ గా పూర్తి చేసుకున్న తర్వాత కచ్చితంగా నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ నందు మీ ఐటిఐ సర్టిఫికెట్స్ తోటి ఎన్ఏపిఎస్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఎన్.ఎ.పి.ఎస్ నంబర్ పొందాలని తద్వారా వివిధ కంపెనీలలో అప్రెంటిషిప్ చేసే అవకాశాలను మెరుగు పరుచుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యా సంస్థల అధినేత, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ట్రైనీ విద్యార్థిని విద్యార్థి కష్టపడి తమ శ్రమని వృధా చేయకుండా ఇష్టంగా కంపెనీ లలో పని చేసి మంచి ప్రావీణ్యం తెచ్చుకోవాలని తద్వారా కంపెనీలలో మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ కంపెనీ లలో హెచ్.ఆర్ వారు మీ యొక్క కష్టపడే దానిని చూసి మీ యొక్క పనికి గుర్తింపుగా శాలరీ తో పాటు ఇన్సెంటివ్స్, శాలరీ పెరుగుదల మరియు కెరీర్ అడ్వాన్స్మెంట్ ఇస్తారు. కంపెనీ లో జాయిన్ అయినా కూడా కళాశాల యందు ప్లేస్ మెంట్ సెల్ నిరంతరంగా ఇన్స్టిట్యూట్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ ద్వారా మీకు మెరుగైన అవకాశాలు ఇవ్వటానికి 24 గంటలు పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్ మాట్లాడుతూ కంపెనీ లలో షిఫ్ట్ విధానం, కంపనీ రూల్స్, లీవ్స్, గ్రాట్యుటీ తదితర అంశాలమీద దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులను వారి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు మరియు చదువు చెప్పిన గురువులకు సన్మాన సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్ మరియు ఖమ్మం గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ , దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి, డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్, వివిధ ట్రేడ్స్ ల ట్రైనింగ్ ఆఫీసర్స్ రవళిక, అస్మత్, ప్రవీణ్, యుగంధర్, శివ, యాకూబ్ పాషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రాడ్యుయేషన్ డే ను విజయవంతం చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ రాష్ట్ర చరిత్రలోనే చీకటి రోజు

**– చివరికి నిజమే గెలిచింది, ప్రజలు చంద్రబాబు వెంటే నిలిచారు : జమాల్ ఖాన్**




**చింతూరు, సెప్టెంబర్ 9, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి రోజు ని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ తీవ్రంగా మండిపడ్డారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత నిర్బంధించినా చివరికి నిజమే గెలిచిందని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పట్ల రాష్ట్ర ప్రజలు చూపించిన విశ్వాసం, అభిమానం మరింత బలపడిందని తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా చంద్రబాబు నాయుడు కి ప్రజలు అండగా నిలిచారని, చివరికి ప్రజల తీర్పుతో తిరుగులేని విజయాన్ని అందించారని జమాల్ ఖాన్ పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.**

## నిజాయితీకి సంకెళ్లు వేసి రాక్షసానందం పొందారు..

**ఎమ్మెల్యే, ఎం పి**

**సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొచ్చారు**

**చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లైనా సందర్భంగా నగరంలో కాగడాల ప్రదర్శన**

**టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సాగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 9 నేటి శుభోదయ : నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్ రెడ్డి రాక్షసానందం పొందారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నిజం గెలిచింది పేరుతో అనంతపురం నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో పాటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. సామాన్య ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 2023 అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని.. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ఎన్ని సేవలు అందించారో తెలుగు ప్రజలు ఎవరూ మర్చిపోరన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా ఒక 73 ఏళ్ల చంద్రబాబు నాయుడు ని అర్ధరాత్రి వేళ అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడం నాటి వైసీపీ సైకో పాలనకు పరాకాష్ట అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఐడీ, పోలీసు వ్యవస్థలను అధికార పార్టీ తమ సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు ని అరెస్టు చేసినా... ఎక్కడా కుంగిపోకుండా తన నిజాయితీని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనలు తెలిపారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. హైదరాబాద్, బెంగళూరు, అమెరికా, లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ ప్రవాసాంధ్రులు చంద్రబాబు కి మద్దతుగా ఐటీ కారిడార్లలో నిరసనలు చేపట్టారన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటికి వచ్చారన్నారు. నాడు జైలు గోడల మధ్య చంద్రబాబు పడ్డ కష్టం, క్యాడర్ చేసిన త్యాగాలు వృథా పోలేదని.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుపరిపాలన వైపు అడుగులు వేస్తోందన్నారు. ఏపీని అమరావతి, పోలవరం ద్వారా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇటు మంత్రి నారా లోకేష్ అటు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. అందుకే ఈరోజు ఆ చీకటి రోజులు గుర్తు చేసుకుంటూ ఈ ప్రదర్శన నిర్వహించామని సామాన్య ప్రజలు సైతం తరలివచ్చి సంఘీభావం తెలిపారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు పై కక్ష సాధింపులకు పాల్పడిన వైసీపీకి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని ఆరోజు తెలుగు ప్రజలంతా నమ్మారని కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం నిరంకుశంగా వ్యవహరించి తన పతనాన్ని తానే కోరి తెచ్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## “వాసవి మాతా ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఉమా చంద్రశేఖర స్వామికి ప్రత్యేక పూజలు”

తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 9 (నేటి– శుభోదయ) : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసియున్న శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో గల ఉమా చంద్రశేఖరస్వామికి .ఉదయం 7గంటల నుండి ఆలయ పురోహితులు సత్యనారాయణశర్మ, గారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, మహన్యాసం, పంచామృతాలు, పలరసాలు, సుగంధ ద్రవ్యాలు విభూది, గంధం తో విశేష అభిషేకములు జరిగినవి. . ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న సుందరం పూర్వాధ్యక్షులు శ్రీ పేరూరి కాశయ్య ఆలయ సెక్రెటరీ ఆలపాటి సత్యనారాయణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ ఈరోజు చాలా విశేషమైన రోజు బుధవారం మాస శివరాత్రి ఈరోజు ఆపరమశివుని ఎంత ఆరాధిస్తే అంత మంచి ఫలితాలు వస్తాయని మనసులో ఉన్న కోరికలు నెరవేరుతాయని పండితులు చెబుతున్నారు . ఈరోజు దర్శించుకున్న భక్తులందరికీ సకల శుభాలు కలగాలని తెలియజేశారు.

## పిట్టలవేమవరం రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి

నిడదవోలు, సెప్టెంబర్, 09, : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం పిట్టలవేమవరంలో సంభవించిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో నిడదవోలు నియోజకవర్గం పిట్టలవేమవరానికి చెందిన నేలపూడి ప్రదీప్, కానూరు అగ్రహారానికి చెందిన హరిదాస్ బాలవీర సుబ్రహ్మణ్య సాయి అకాల మరణం చెందడం పట్ల మంత్రి దుర్గేష్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు ఇలా కళ్లముందే అనంత లోకాలకు వెళ్లిపోవడం అత్యంత బాధాకరం. వీరి మరణం ఆయా కుటుంబాలకు తీరని లోటు” అని ఆవేదన వ్యక్తం చేశారు.మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, దివంగతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## ఆళ్లగడ్డలో దారుణశీ... బాలిక పై అఘాయిత్యానికి యత్నం

ఆళ్లగడ్డ, సెప్టెంబర్, 09 : ఆళ్లగడ్డలో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ యువకుడు మాయమాటలు చెప్పి చిన్నారిపై అఘాయిత్యానికి ప్రయత్నించాడు..స్థానికంగా నివాసం ఉండే మైనర్ బాలిక పై కన్నేసిన యువకుడు మాయమాటలు చెప్పి ముళ్ళ పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేయాడానికి యత్నించాడు..పాప కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు.వెంటనే ఆ యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసిపోలీసులకి అప్పగించారు స్థానికులు..బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు పోలీసులు.15 ఏళ్ల బాలిక మానసిక పరిణతి సరిగ్గా లేదని..అందువల్లే యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

## గిరిజనులకు కేటాయించిన సంక్షేమ పథకాలు వారికే చెందాలి

**– ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**– గిరిజనులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు**

**– ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు నిర్మించాలి**

**అర్హులైన గిరిజనులకు పక్కా ఇల్లు, భూమి కేటాయించాలి**

**– రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి**

పామిడి,(అనంతపురం): సెప్టెంబర్, 09, :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఈ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేటట్లు చూడాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అనంతపురం జిల్లా, పామిడి మండలం, పాల్యం తండాలో గిరిజన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయని గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు వారికే అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. చెయ్యని నేరానికి కొంతమంది పోలీస్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం జరుగుతోందని ఇలాంటి కేసులు తమ దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఏమీ తెలియని గిరిజన అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు కేటాయించిన కోటాలో ఎటువంటి అన్యాయం జరగరాదన్నారు. జిల్లాలో చాలామంది ఎస్సీ ఎస్టీలకు ఇప్పటివరకు కూడా స్మశాన వాటికలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను రెవెన్యూ అధికారులు సీరియస్గా తీసుకొని వెంటనే ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు. జిల్లాలో చాలామంది గిరిజనులకు పక్కా ఇల్లు లేక పూరి గుడిసెలలో నివాసం ఉంటున్నారని ఇలాంటి వారందరికీ వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేయించాలన్నారు.

# మన యాస,భాషా ను గౌరవించుకుందాం.

## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



ఏన్కూర్ , నేటి శుభోదయ: కాళోజి నారాయణరావు112వ.జ యంతి ని పురస్కరించుకొని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని,వారి భాషను, సంస్కృతిని తన రచనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత కవి అని పేర్కొన్నారు. "ప్రజల భాషే నా భాష, ప్రజల బాధలే నా కవిత్వం" పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశా ని ది అనే భావంతో ఆయన జీవితాంతం ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. విద్యార్థులకు కాళోజి జీవితం, సాహిత్యం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి వివరించారు.విద్యార్థులు కాళోజి రచనలు, కవితలు,సూక్తులను ఆలపించి,పఠించి ఆయనకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ యాస, భాషను గౌరవించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. శోభన్ నాయక్, బి.రవి, ఎం.చందర్రావు, బి.రవి,పాయం శ్రీనివాస్,బి.సింగ్య,జే.నాగేశ్వరరావు,కే.శ్యామల, బి.శారదాబాయి, డి.ఉషశ్రీ, పాఠశాల విద్యార్థులు,నాలుగో తరగతి ఉద్యోగులు బి.కపుర్య,వీరు,సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో కాళోజి ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన

# ఏన్కూర్ బిజెపి నాయకులు



ఏన్కూర్, నేటి శుభోదయ: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ ను భద్రాచలంలో ఏన్కూర్ మండల బిజెపి పార్టీ నాయకులు కిషన్ మోర్చా అధ్యక్షులు నరకుల వెంకటేశ్వరరావు, బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నల్లమోతు రమేష్ భద్రాచలంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్రం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఏన్కూర్ మండల అభివృద్ధి విషయమై , అదేవిధంగా వ్యక్తిగత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని దీనికోసం కార్యకర్తలు, పార్టీ నాయకులు అహర్నిశల కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నల్లమోతు రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్ మోర్చా అధ్యక్షులు నరకల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సరళ రెడ్డి దశదినకర్మలకు హాజరైన

# సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ బృందం




పినపాక, నేటి శుభోదయ, సెప్టెంబర్ 9 : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం టీవీ9 రిపోర్టర్ కర్రీ అనిల్ రెడ్డి సతీమణి సరళ రెడ్డి దశదినకర్మ కార్యక్రమం మంగళవారం వారి స్వగృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు హాజరై సరళ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ... సరళ రెడ్డి మృతి చెందడం ఎంతో బాధాకరమని అనిల్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,జర్నలిస్టు కుటుంబంలో జరిగిన ఈ విషాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, ట్రెజరర్ దిలీప్ కుమార్, సభ్యులు యాకన్న, కోటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



ఢిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. హౌరా- చెన్నై కారిడార్‌లో భాగంగా విశాఖ, విజయవాడ మీదుగా నాలుగు లేన్ల నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ముంబై- చెన్నై కారిడార్‌లో భాగంగా గుంతకల్లు, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపింది. అదే విధంగా దేశంలో 7 హై డెన్సిటీ రైల్వే కారిడార్ల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రయాణికుల రద్దీ తగ్గించేందుకు భారతీయ రైల్వేల భారీ ప్రణాళికలో భాగంగా ఢిల్లీ-హౌరా, ఢిల్లీ-ముంబై కారిడార్లకు ప్రాధాన్యం ప్రకటించింది. ఢిల్లీ-చెన్నై మార్గంలో విజయవాడ కీలక స్టేషన్‌గా అదేవిధంగా హౌరా-చెన్నై కారిడార్‌లో విశాఖపట్నం స్టేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ముంబై-చెన్నై మార్గంలో రేణిగుంట, గుంతకల్ అభివృద్ధి కి ఊతం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ అంశమై రైల్వేశాఖ మంత్రి మాట్లాడుతూ పలు మార్గాల్లో నాలుగో లైన్ పనులు చేపట్టడంతో పాటు మరికొన్ని కారిడార్లు డీపీఆర్, ఆమోద దశలో ఉన్నాయని తెలిపారు. కేంద్ర నిర్ణయాలతో సరుకు రవాణా, ప్రయాణికుల సేవల సామర్థ్యం పెరగనుందని రైళ్ల సమయపాలన మెరుగుపడుతుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీతాఫల్‌మండి టిఆర్ టీ కాలనీలో అక్రమ నిర్మాణాలు.?

- జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మర్మమేంటి.?
- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని స్థానికుల ఆరోపణలు
- ఫిర్యాదులు ఉన్న అధికారుల చర్యలు ఎందుకు లేవని ప్రశ్నలు
- వర్క్ ఆపాలని నోటీసులు ఎక్కడ.? మున్సిపల్ చట్టం అందరికీ ఒకటే కాదా.?
- విజిలెన్స్ విచారణ చేపట్టి వాస్తవాలు వెల్లడించాలని స్థానికుల డిమాండ్






నేటి శుభోదయ హైదరాబాద్: సీతాఫల్‌మండి టిఆర్ టి కాలనీలో జరుగుతున్న ఓ అక్రమ నిర్మాణం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్మాణం అనుమతులకు పూర్తి విరుద్ధంగా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు కనీస చర్యలు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. దీంతో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఒకవేళ నిర్మాణం అనుమతుల ప్రకారం జరుగుతుంటే ఆ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, నిర్మాణదారుడు నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయితే స్థానికుల ఫిర్యాదులు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు అధికారులు అమ్ముడుపోయారనే సందేహాలను పెంచుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

సాధారణంగా అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం స్టాప్ వర్క్ నోటీసులు, షోకాజ్ నోటీసులు అవసరమైతే సీజ్ నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ అక్రమ నిర్మాణం విషయంలో అలాంటి చర్యలు తీసుకున్నారా.? లేదా.? లేకుంటే ఎందుకు తీసుకోలేదు.? అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి లంచాలు తీసుకున్నారా.? అనే విషయంపై అధికారుల నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఒకవేళ నోటీసులు జారీ చేసి ఉంటే వాటి వివరాలను బహిర్గతం చేయాలని, చేయకపోతే కారణాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోమని పలుమార్లు ప్రకటించింది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న నేపథ్యంలో ఈ అక్రమ నిర్మాణంపై కూడా అదే ప్రమాణాలు అమలు అవుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణ ప్రజల విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటూ బడా బాబుల, బిల్డర్ల విషయంలో అధికారులు కావాలనే ఆలస్యం చేస్తున్నారని భావన ప్రజల్లో ఏర్పడితే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

సికింద్రాబాద్ జోనల్ కమిషనర్, జోనల్ సిపి, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఆమోదిత ప్రణాళిక, స్థల పరిశీలన నివేదిక, ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు పత్రికా ముఖంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణదారుడు చట్ట ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీతాఫల్‌మండి టి ఆర్ టి కాలనీలో పక్కింటి నెంబర్ 80 జరుగుతున్న ఈ భారీ అక్రమ నిర్మాణంపై స్టేట్ విజిలెన్స్ అధికారులు చే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేసి అక్రమ నిర్మాణం అని తేలితే కూల్చివేతలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత తార్నాక సర్కిల్ టౌన్

# నీటి కొరతతో సౌదీ అరేబియా ఏం చేసిందో తెలుసా?

ఎటు చూసినా ఎడారి.. మండే ఎండలు.. ఏడాదికి 100 మిల్లీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం.. శాశ్వత నదులు కూడా లేవు. అయినా సౌదీ అరేబియాలో 3.7 కోట్లకుపైగా జనాభా రోజువారీ అవసరాలకు నీటిని పొందుతోంది. మరి చుక్క నీటి కోసం కూడా ప్రకృతిపై ఆధారపడలేని ఈ దేశం.. కోట్లాది మందికి నీటిని ఎలా అందిస్తోంది? ఎడారి మధ్యలో ఇంత భారీ జలవ్యవస్థను ఎలా నిర్మించింది? సౌదీ అరేబియాలోని తీర ప్రాంతాల్లో భారీ డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. సముద్రం నుంచి నీటిని తీసుకొచ్చి, అందులోని ఉప్పు, మలినాలను తొలగించి మంచినీటిగా మారుస్తారు. అనంతరం ఈ నీటిని భారీ పైప్‌లైన్ల ద్వారా వందల కిలోమీటర్ల దూరంలోని నగరాలు, జనావాసాలకు తరలిస్తారు. అంటే.. సహజంగా ప్రవహించే నదులు లేకపోయినా, విస్తారమైన ప్రాంతాలకు నీటిని చేరవేసే ఓ 'కృత్రిమ నదీ వ్యవస్థ'ను నిర్మించుకున్నట్టే. మరి సముద్రపు ఉప్పునీరు అసలు తాగునీటిగా ఎలా మారుతుంది? ఎడారి, కొండలు, రాళ్లను దాటుకుంటూ ఈ నీరు వందల కిలోమీటర్లు ఎలా ప్రయాణిస్తుంది? ఇందుకోసం సౌదీ నిర్మించిన భారీ పైప్‌లైన్లు, అత్యాధునిక శుద్ధి వ్యవస్థ ఎలా పనిచేస్తాయన్నది ఆసక్తికరం.



### భారీ పైప్‌లైన్ల నిర్మాణం

ఈ నీటి రవాణాకు ఉపయోగించే పైప్‌లైన్లు సాధారణమైనవి కావు. ఎడారి వేడి, ఇసుక తుపాన్లు, నేలలోని ఒత్తిడిని తట్టుకునేలా హై-స్ట్రెంగ్త్ కార్బన్ స్టీల్‌తో వీటిని తయారు చేస్తారు. దాదాపు 1.8 మీటర్ల వ్యాసంతో ఉండే భారీ పైపులను 12 నుంచి 18 మీటర్ల పొడవైన సెక్షన్లుగా తయారు చేసి, ప్రత్యేక ట్రక్కుల్లో ఎడారి ప్రాంతాలకు తరలిస్తారు. పైపులకు తుప్పు పట్టకుండా ప్రత్యేక కోటింగ్ వేసి, అల్ట్రాసోనిక్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే వినియోగిస్తారు.

### ఇసుక.. రాళ్లు.. కొండలు దాటుతూ

తీర ప్రాంతం నుంచి అంతర్భాగాలకు పైప్‌లైన్ వేయడం మరో భారీ సవాలు. ముందుగా ఉపగ్రహ, ఆధునిక సర్వే పరికరాలతో మార్గాన్ని నిర్ణయిస్తారు. కదిలే ఇసుక దిబ్బలు, అస్థిరమైన భూభాగాలను వీలైనంత వరకు తప్పించుకుంటారు. రాళ్లు, కొండలు ఎదురైతే నియంత్రిత పేలుళ్లతో వాటిని తొలగించి లోతైన కాలువలు తవ్వుతారు. అందులో పైపులను అమర్చి.. ఒక్కో సెక్షన్‌ను మరొకదానితో అనుసంధానిస్తూ వేల కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను నిర్మించారు.

### అసలు నీరు ఎక్కడి నుంచి?

ఇదంతా ఒక ఎత్తయితే.. అసలు నీటి వనరు సముద్రమే. తీరానికి వందల మీటర్ల దూరంలో భారీ ఇన్‌టేక్ పైపులను ఏర్పాటు చేసి సముద్రపు నీటిని ప్లాంట్లలోకి తీసుకొస్తారు. కొన్ని పైపులు రోజుకు కోట్ల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయి. చేపలు, పీతలు, జెల్లీ ఫిష్ వంటి సముద్ర జీవులు లోపలికి రాకుండా ప్రత్యేక స్క్రీన్లను ఏర్పాటు చేస్తారు.

### ఉప్పునీరు.. మంచినీరుగా ఎలా?

మొదట సముద్రపు నీటిని ఇసుక ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేస్తారు. ఫెరిక్ క్లోరైడ్, సోడియం హైపోక్లోరైట్ వంటి రసాయనాలతో మలినాలను ఒకచోట చేర్చి తొలగిస్తారు. ఆ తర్వాత 1--5 మైక్రాన్ల పరిమాణంలో ఉన్న సూక్ష్మ కణాలను కూడా పట్టుకునే కార్ట్రిడ్జ్ ఫిల్టర్ల ద్వారా నీటిని పంపిస్తారు. అసలు కీలక ప్రక్రియ రివర్స్ ఆస్మాసిస్ . దాదాపు 60 బార్ ఒత్తిడితో సముద్రపు నీటిని ప్రత్యేక మెంబ్రేన్‌ల గుండా పంపుతారు. నీటి అణువులు మాత్రమే మెంబ్రేన్‌ను దాటుతుండగా.. ఉప్పు, ఇతర మలినాలు వెనుకే మిగిలిపోతాయి. అవసరమైతే మరోసారి ఈ ప్రక్రియ నిర్వహించి మరింత శుద్ధి చేస్తారు.

### శుద్ధి చేశాక మళ్లీ ఖనిజాలే!

అయితే పూర్తిగా శుద్ధి చేసిన నీటిలో సహజంగా ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు చాలా తక్కువగా ఉంటాయి. దీంతో నీటికి అవసరమైన ఖనిజాలను మళ్లీ కలుపుతారు. పీహెచ్ స్థాయిని కూడా సరిచేసి.. తాగేందుకు అనువుగా మారుస్తారు.

### ఖర్చు భారీ.. అవసరం తప్పనిసరి

ఇంత భారీ నీటి వ్యవస్థను నిర్మించడం అంత చౌక కాదు. ఒక్క కిలోమీటర్ పైప్‌లైన్ నిర్మాణానికే మిలియన్ల డాలర్లు ఖర్చవుతాయి. భారీ డీశాలినేషన్ ప్లాంట్లకు వందల మిలియన్ల డాలర్ల పెట్టుబడులు అవసరం. నీటి ఉత్పత్తి ఖర్చు కూడా సాంకేతికత, విద్యుత్ ధరలు, ప్లాంట్ సామర్థ్యాన్ని బట్టి గణనీయంగా ఉంటుంది. అయినా సౌదీకి మరో మార్గం పెద్దగా లేదు. నదులు లేని దేశం.. తక్కువ వర్షపాతం.. విస్తారమైన ఎడారి. అందుకే సముద్రాన్నే నీటి వనరుగా మార్చుకుని.. వందల కిలోమీటర్ల పైప్‌లైన్లతో ఆ నీటిని ఎడారి మధ్యనున్న నగరాలకు చేరుస్తోంది. సహజంగా లేని నదులకు బదులుగా ఇంజినీరింగ్‌తో కృత్రిమ జలధారను సృష్టించుకుంది.

# ట్రంప్ వార్నింగ్.. ఇరాన్‌కు కటీఫ్ చెప్పాల్సిందేనా?

ఇరాన్‌పై అమెరికా ఆంక్షల ఉచ్చు మరింత బిగుస్తోంది. ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలు వెంటనే వాటిని తగ్గించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇరాన్‌ను ఆర్థికంగా ఒంటరిని చేసి.. చివరకు అమెరికాతో చర్చలు, ఒప్పందానికి దిగేలా ఒత్తిడి చేయడమే వాషింగ్టన్ వ్యూహంగా కనిపిస్తోంది. అయితే ఈ హెచ్చరికలకు ఇరాన్ ప్రధాన భాగస్వాములైన చైనా, రష్యా ఎంతవరకు తలొగ్గుతాయన్నది ఇప్పుడు కీలకంగా మారింది. అదే సమయంలో ఈ పరిణామం భారత్‌కు మాత్రం కొత్త చిక్కును తెచ్చిపెట్టింది. ఒకవైపు అమెరికాతో వేగంగా బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. మరోవైపు ఇరాన్‌తో భారత్‌కు ఉన్న చారిత్రక, వాణిజ్య, వ్యూహాత్మక బంధం. ఈ రెండింటినీ సమతుల్యం చేయడం ఢిల్లీకి సవాల్‌గా మారింది. ముఖ్యంగా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై సెకండరీ ఆంక్షలు విధించే అవకాశం ఉందన్న హెచ్చరిక నేపథ్యంలో.. భారత్ ఎంతవరకు అమెరికా ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుంటుందన్నదే ఆసక్తికరంగా మారింది. అయితే ఇది భారత్‌కు పూర్తిగా కొత్త పరిస్థితి కాదు.

### రష్యా విషయంలో వెనక్కి తగ్గని ఢిల్లీ

ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత రష్యాపై అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ.. భారత్ మాస్కోతో సంబంధాలను పూర్తిగా తెంచుకోలేదు. ముఖ్యంగా దేశీయ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని రష్యా నుంచి భారీగా క్రూడ్ కొనుగోళ్లను కొనసాగించింది. 2026 జూన్‌లో రష్యా చమురు భారత్ మొత్తం క్రూడ్ దిగుమతుల్లో సగానికి పైగా వాటా సాధించినట్లు రాయిటర్స్ డేటా పేర్కొంది. అంటే అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ కొనసాగించింది. అయితే ఇరాన్ విషయంలో సమీకరణాలు కొంత భిన్నంగా ఉన్నాయి.

### ఇప్పటికే భారీగా తగ్గిన వాణిజ్యం

భారత్--ఇరాన్ ద్వైపాక్షిక వాణిజ్యం గతంతో పోలిస్తే భారీగా క్షీణించింది. 2018--19లో దాదాపు 17 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యం.. 2025--26లో సుమారు 1.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. భారత్ ప్రధానంగా ఇరాన్‌కు బియ్యం, టీ, ఔషధాలు




తదితర వస్తువులను ఎగుమతి చేస్తోంది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరం కావడం, యూఏఈ వంటి మార్గాల ద్వారా చెల్లింపులు, రీ-ఎగుమతులపై ఆంక్షల ప్రభావం పెరగడం భారత ఎగుమతిదారులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంది. ముఖ్యంగా బాస్మతి, టీ, ఫార్మా రంగాలపై ప్రభావం పడొచ్చు. అయితే ఇరాన్‌తో వాణిజ్యం ఇప్పటికే పరిమిత స్థాయికి చేరినందున.. భారత్ మొత్తంగా ఎదుర్కొనే ఆర్థిక దెబ్బ కంటే, కొన్ని రంగాల్లోని ఎగుమతిదారులపై ప్రభావమే ఎక్కువగా ఉండొచ్చు.

### చమురు కంటే పెద్ద ముప్పు.. హార్ముజ్

భారత్‌కు ఇరాన్ విషయంలో అసలు ఆందోళన కేవలం ఆ దేశం నుంచి ఎంత చమురు కొనుగోలు చేస్తున్నామన్నది కాదు.. హార్ముజ్ జలసంధి. ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఈ మార్గంలో ఉద్రిక్తత పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలు ఒక్కసారిగా ఎగిసే అవకాశం ఉంది. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌లో దీనివల్ల దిగుమతి బిల్లు పెరగడంతో పాటు రూపాయి, ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరగొచ్చు. అయితే తాజా అమెరికా ఆంక్షల ప్రకటన తర్వాత వెంటనే చమురు ధరలు పెరగలేదు. ఆంక్షలు ఇరాన్‌పై ఒత్తిడిని పెంచి, చివరకు దౌత్యపరమైన పరిష్కారానికి దారితీయవచ్చన్న అంచనాలు కూడా మార్కెట్లలో కనిపించాయి. సోమవారం బ్రెంట్ క్రూడ్ ధర 2.35 శాతం తగ్గి 92.17 డాలర్ల వద్ద ముగిసింది.

### చాబహార్‌ను వదులుకోవడం అంత సులభమా?

ఇరాన్‌తో భారత్ సంబంధాల్లో చాబహార్ పోర్టు మరో కీలక అంశం. పాకిస్థాన్‌ను దాటకుండా అఫ్గానిస్థాన్, మధ్య ఆసియాకు చేరుకునే మార్గంగా ఇది భారత్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో చాబహార్‌లో భారత కార్యకలాపాలు కొనసాగించడం సవాల్‌గా మారుతున్నప్పటికీ.. ఇరాన్‌తో పూర్తిగా సంబంధాలు తెంచుకుంటే ఈ కీలక కనెక్టివిటీ మార్గంపై భారత్ తన ప్రభావాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఇరాన్ భారత్‌కు కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు.. పశ్చిమాసియాలో వ్యూహాత్మక భాగస్వామి కూడా.

### మరి మోదీ సర్కార్ ఏం చేస్తుంది?

ప్రస్తుతానికి భారత్‌పై అమెరికా నేరుగా ఆంక్షలు విధించలేదు. తాజా చర్యల్లో భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న నిర్ణయం కూడా కనిపించలేదు. దీంతో ఢిల్లీకి ఇంకా కొంత దౌత్యపరమైన వెసులుబాటు ఉంది. అమెరికాతో సంబంధాలను దెబ్బతీయకుండా.. అదే సమయంలో ఇరాన్‌తో అవసరమైన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకోవడం భారత్ ముందున్న వాస్తవిక మార్గంగా కనిపిస్తోంది. రష్యా విషయంలో అనుసరించినట్టుగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూనే, ఆంక్షల పరిధిలోకి వెళ్లకుండా సంబంధాలను పరిమిత స్థాయిలో కొనసాగించే ప్రయత్నం చేయొచ్చు.

### కటీఫ్ కాదు.. కత్తిమీద సాము!

కాబట్టి ప్రస్తుత పరిస్థితుల్లో "ఇరాన్‌కు భారత్ కటీఫ్ చెబుతుంది" అనుకోవడం తొందరపాటు అంచనా. అదే సమయంలో అమెరికా హెచ్చరికలను పూర్తిగా విస్మరించి ఇరాన్‌తో యథావిధిగా ఆర్థిక సంబంధాలు కొనసాగించడం కూడా ఢిల్లీకి అంత సులభం కాదు. వాణిజ్యం ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయింది. చమురు విషయంలో భారత్‌కు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలున్నాయి. కానీ చాబహార్, మధ్య ఆసియా కనెక్టివిటీ, పశ్చిమాసియాలో వ్యూహాత్మక ప్రయోజనాలు, హార్ముజ్ భద్రత వంటి అంశాలను ఒక్కసారిగా పక్కన పెట్టడం సాధ్యం కాదు. అందుకే భారత్ ముందున్న మార్గం 'ఇరాన్‌కు కటీఫ్' కంటే.. 'అమెరికా ఆంక్షలకు చిక్కకుండా ఇరాన్‌తో అవసరమైన సంబంధాలను కొనసాగించడం' అయ్యే అవకాశమే ఎక్కువ. రష్యా విషయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుని జాతీయ ప్రయోజనాలను కాపాడుకున్న భారత్.. ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ అదే వ్యూహాన్ని అనుసరిస్తుందా? లేక అమెరికాతో పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యం ఇస్తుందా? ఈ సమతుల్యమే మోదీ సర్కార్‌కు అసలు పరీక్ష.